జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి శుక్రవారం 21 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :32 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# సేవ్ పాలిటెక్నిక్

- జీవో 97ను రద్దు చేయాలని కదం తొక్కిన విద్యార్థులు
- సిటీలో ఎక్కడికక్కడ ధర్నాలు, నిరసనలు
- పాలిటెక్నిక్ విద్యను స్కిల్ వర్సిటీ పరిధిలోకి తేవద్దంటూ నినాదాలు
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో విద్యార్థుల ధర్నా.. జాతీయరహదారిపై ట్రాఫిక్ జామ్
- విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్.. పలువురు విద్యార్థులకు గాయాలు
- అట్టుడికిన పాలిటెక్నిక్ కళాశాలలు
- విద్యార్థుల నిరసనలకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్వీ

పాలిటెక్నిక్ కళాశాలలను ఇతర శాఖల పరిధిలోకి మార్చడం వల్ల సాంకేతిక విద్య ప్రత్యేకత దెబ్బతింటుందని ఏఐడీఎస్ఓ నాయకురాలు వైశాలి అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు మౌలిక వసతులు,అధ్యాపకులు, సిబ్బంది కొరతతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కొత్త విధానాల పేరుతో విద్యావ్యవస్థను చెడగొట్టడం సరికాదన్నారు.

లేబర్,ఎంప్లాయ్‌మెంట్,ఫ్యాక్టరీల విభాగాలను కొత్తగా ప్రతిపాదించిన శక్తి (స్కిల్,హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూషన్స్) శాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా ఐటీఐ, ఏటీసీలతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న నిర్ణయంపై విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు.




# కేటీఆర్ చొరవతో జన్వాడ ప్రాథమికోన్నత పాఠశాలకు మహార్దశ



ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనను అందించేందుకు విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకురావాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని జన్వాడ గ్రామంలో శిథిలావస్థకు చేరిన ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులు రూ. 5 కోట్లతో నిర్మించిన భవనాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల జీవితం తరగతి గది నుండి ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్కరూ ఈ స్థాయి నుంచే వెళ్లి ఎన్నో ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారని అన్నారు. మండలంలోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం జన్వాడలోని ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకొని అధునాతన సౌకర్యాలతో భవనాన్ని నిర్మించి విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. కాగా సిరిసిల్ల లోని మరో ప్రభుత్వ పాఠశాలను కూడా ఇండస్ స్కూల్ వారు దత్తత తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో జన్వాడ ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఎన్నో రకాల ఇబ్బందులకు గురి అయ్యారని, తరగతి గదులు కూడా బీటలు వారి, పై కప్పు పెచ్చులు ఊడి ఉండేవని గ్రామస్తులు కేటీఆర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి భవన నిర్మాణానికి చొరవ చూపి

# రోడ్డుకు విముక్తి.. ఆక్రమణలకు చెక్




- దానియాలగుట్ట-- ఇందిరానగర్ ప్రధాన రహదారిపై ప్రత్యేక డ్రైవ్
- ఆక్రమణలు తొలగించి..
- రెండు వైపులా వాహనాల రాకపోకలకు మార్గం సుగమం

# ప్రజాధనం తో కొనుగోలు చేసిన రూ.71 లక్షల స్వీపింగ్ మెషిన్ ఎక్కడ?

- 53,56 డివిజన్ ల బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా.
- ప్రజాధనంపై లెక్క చెప్పాలని బిజెపి నాయకుల డిమాండ్



# రాజీవ్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే నాయకుడు,18 సంవత్సరాలు వయసు ఉన్న వారికి ఓటు హక్కును కల్పించిన మహా నాయకుడు,భారతదేశపు గొప్ప కుమారుడు'రాజీవ్ గాంధీ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. భారత దేశ 7వ ప్రధాని 82వ పుట్టిన రోజును పురస్కరించుకుని వారి జయంతి సందర్భంగా గంగారాం నందు 18 సంవత్సరాలు నిండిన యువతతో కలిసి ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్,నాయకులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐటిలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు,మాజీ ప్రధానమంత్రి.ఇందిరా గాంధీ హత్య తరువాత,రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులో




భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రణించేలా చేస్తుందని అన్నారు.

ఓటింగ్ వయస్సును..

తగ్గించడం,పంచాయతీరాజ్,టెలికాం ఊ ఐటీ విప్లవం,స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా - 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారని,దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని,భారత మాజీ ప్రధానమంత్రి.రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళల బ్లాక్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలి

**సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ రద్దు కోసం అధికారులకు వినతిపత్రం**


**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు అధికారులకు వినతిపత్రం**



**కొత్తూరు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** కొత్తూర్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో సుమారు 86 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (డంపింగ్ యార్డ్) ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని కొత్తూరు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు కొత్తూర్ తహశీల్దార్ మరియు షాద్‌నగర్ ఆర్డీవో గార్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం జారీ చేసిన 641 జీఓను తేదీ 02-07-2026 ద్వారా సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 252, 278, 361లోని భూమిని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సదుపాయాల కోసం వినియోగించేందుకు నిర్ణయం తీసుకున్న విషయాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో సిద్ధాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, భూగర్భ జలాలు, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సమీపంలోని అటవీ ప్రాంతాలు, వన్యప్రాణులు, గ్రీన్ కారిడార్, గిరిజన ఆవాసాలు, విద్యా మరియు ఆధ్యాత్మిక సంస్థలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా సిద్ధాపూర్ ప్రాంతంలో ఉన్న హెచ్‌పీసీఎల్, ఎల్పీజీ పైప్‌లైన్ మరియు సెక్యూరలైజింగ్ వాల్వ్ స్టేషన్ వంటి కీలక మౌలిక వసతుల భద్రతపై కూడా సమగ్ర అధ్యయనం నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇంత పెద్ద స్థాయిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సరికాదని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను నిలిపివేసి,సమగ్ర శాస్త్రీయ, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించి నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని నాయకులు అధికారులను కోరారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి,మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,సర్పంచ్ లలిత గోపాల్ నాయక్,మాజీ సర్పంచులు మిట్టు నాయక్, రమేష్,మాజీ ఎంపీటీసీ వడ్డె బాలయ్య,మాజీ కౌన్సిలర్ ప్రసన్నలత యాదయ్య, నాయకులు మిట్టు నాయక్, రవి కుమార్, బిచ్చిబాబు, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, కోట్ల నాయక్, జంగయ్య, గోపి నాయక్, బిచ్చ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కొత్త హబ్‌ను ప్రారంభించిన గైడ్‌హౌస్

**వెయ్యికి పైగా ఉద్యోగాల కల్పన లక్ష్యం**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ గైడ్‌హౌస్ హైటెక్ సిటీ లోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో కొత్త హబ్ ను ప్రారంభించింది.ఈ సందర్భంగా గైడ్‌హౌస్ పార్ట్‌నర్, గ్లోబల్ మేనేజ్డ్ సర్వీసెస్ లీడర్ అలీ బోఖారీ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మా విస్తరణ భారతదేశంలోని ప్రతిభ,ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, గైడ్‌హౌస్ దీర్ఘకాలిక వృద్ధిలో భారత్ పోషించే కీలక పాత్రపై మాకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ కేంద్రం మా ఉద్యోగులు, క్లయింట్లు, మా గ్లోబల్ డెలివరీ మోడల్ భవిష్యత్తు కోసం చేసిన పెట్టుబడి అన్నారు.ప్రముఖ టెక్నాలజీ, వ్యాపార కేంద్రంగా హైదరాబాద్‌కు ఉన్న గుర్తింపు, ఇక్కడి బలమైన విద్యా వ్యవస్థ, నైపుణ్యం కలిగిన నిపుణుల లభ్యత భారతదేశంలో గైడ్‌హౌస్ నిరంతర వృద్ధికి సహజసిద్ధంగా సరిపోతాయన్నారు. రాబోయే 12 నెలల్లో హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ క్లయింట్లకు సేవలందించే లక్ష్యంతో మేనేజ్డ్ సర్వీసెస్, టెక్నాలజీ,అనలిటిక్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ రంగాలలో వెయ్యి మందికి పైగా కొత్త నిపుణులను నియమించుకోవాలని యోచిస్తున్నామన్నారు.ఈ నూతన కేంద్రం నిరంతర సహకారం, సురక్షితమైన కార్యకలాపాలు, విస్తృత క్లయింట్ డెలివరీ కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. అమెరికా ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న అంతర్జాతీయ కన్సల్టెన్సీ గైడ్‌హౌస్ దాదాపు 19,000 మంది ఉద్యోగులతో అమెరికా, యూరప్, భారతదేశాల్లో ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, ఇంధనం, మౌలిక సదుపాయాల వంటి నియంత్రిత రంగాలకు సేవలు అందిస్తుందన్నారు. భారతదేశంలో నాలుగో కేంద్రం అన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న సుమారు 200 మంది ఉద్యోగుల సంఖ్యను రాబోయే 12 నెలల్లో 2,000 వరకు విస్తరించాలని,దీని ద్వారా దాదాపు 1,000 కొత్త ఉద్యోగాలు సృష్టించాలని యోచిస్తున్నామన్నారు. ఈ విస్తరణ ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవల విభాగాల్లో ఫంక్షనల్, టెక్నికల్ రంగాలపై దృష్టి సారిస్తుందన్నారు.మెజారిటీ ఉద్యోగాలు టెక్నాలజీ ఆధారిత మేనేజ్డ్ సర్వీసెస్‌పై కేంద్రీకృతమై ఉంటాయన్నారు.ఉద్యోగులు పరిశ్రమ విధులను నేర్చుకోవడంతో పాటు సరికొత్త సాంకేతికతను వాస్తవ ప్రక్రియల్లో అమలు చేసే అవకాశం పొందుతారన్నారు.ఇది డొమైన్, సాంకేతిక రంగాలలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి అవకాశాలను సృష్టిస్తుందన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్లయింట్లకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రతిభ, ఆవిష్కరణలు, సాంకేతిక ఆధారిత సేవలలో పెట్టుబడులకు ఈ విస్తరణ అద్దం పడుతుందన్నారు. ఒక ప్రముఖ సాంకేతిక, వ్యాపార కేంద్రంగా హైదరాబాద్‌కు ఉన్న గుర్తింపు, బలమైన విద్యా వ్యవస్థ, నైపుణ్యం కలిగిన మానవ వనరులు గైడ్‌హౌస్ నిరంతర వృద్ధికి అనువైన వేదికగా నిలుస్తున్నాయన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవల క్లయింట్లకు మద్దతు ఇవ్వడంపై దృష్టి సారిస్తూ.. మేనేజ్డ్ సర్వీసెస్, టెక్నాలజీ, అనలిటిక్స్,డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాలలో వచ్చే 12 నెలల్లో 1,000 కంటే ఎక్కువ మంది కొత్త నిపుణులను నియమించుకోవాలని ప్రణాళికలు వేస్తున్నామన్నారు. ఈ కొత్త కేంద్రం సహకారం, సురక్షిత కార్యకలాపాలు, విస్తరించదగిన క్లయింట్ డెలివరీ కోసం రూపొందించామని తెలిపారు.ఈ సందర్భంగా గైడ్‌హౌస్ ఇండియా పార్ట్‌నర్, మేనేజ్డ్ సర్వీసెస్ ఊ టెక్నాలజీ లీడ్ వినయ్ సింగ్ మాట్లాడుతూ... హైదరాబాద్ హబ్ ద్వారా సాంకేతిక ఆధారిత మేనేజ్డ్ సర్వీసెస్‌ను విస్తృత స్థాయిలో అందించే సామర్థ్యం మాకు లభిస్తుందన్నారు. క్లయింట్లు తమ కార్యకలాపాలను మెరుగుపరుచుకోవడానికి, మార్పును వేగవంతం చేయడానికి, దీర్ఘకాలిక విలువను సృష్టించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. అధునాతన అనలిటిక్స్, ఆటోమేషన్, లోతైన నైపుణ్యాన్ని కలపడం ద్వారా వివిధ పరిశ్రమలు, మార్కెట్లలో మా క్లయింట్లకు అందించే మద్దతును మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. చెన్నై, త్రివేండ్రం, గురుగ్రామ్, హైదరాబాద్‌లలో విస్తరించిన కేంద్రాలతో కఠినమైన నియంత్రణలు ఉండే రంగాలలో సైతం సంక్లిష్టమైన క్లయింట్ ప్రాజెక్టులకు సేవలందించే సామర్థ్యాలను గైడ్‌హౌస్ నిరంతరం పెంచుకుంటుందన్నారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ విభాగాలు తమ కార్యకలాపాలను మార్చుకోవడానికి, కార్యాచరణ పటిష్టం చేసుకోవడానికి, శాశ్వత ఫలితాలను సాధించడానికి ఇక్కడి ఉద్యోగులు దోహదపడుతున్నారని తెలిపారు. అదే సమయంలో వారు ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు,అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలు,అద్భుతమైన కెరీర్ వృద్ధి ద్వారా ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. విద్య, సామాజిక ప్రభావంపై దృష్టి సారించే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో కూడా గైడ్‌హౌస్ ఉద్యోగులు పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా గైడ్‌హౌస్ ఇండియా పార్ట్‌నర్, కంట్రీ హెడ్ మహేంద్ర సింగ్ రావత్ మాట్లాడుతూ... హైదరాబాద్ అద్భుతమైన ప్రతిభ, ఆవిష్కరణలు, వ్యాపార వృద్ధి కలయికను అందిస్తుందన్నారు. ఈ కొత్త హబ్ ఈ ప్రాంతం పట్ల మా నిబద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు మా ఉద్యోగులకు,ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్లకు సరికొత్త అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు.పరిశ్రమ, నియంత్రణ నిబంధనలపై లోతైన నైపుణ్యంతో పాటు ఏఐ-ఆధారిత సేవా విధానం,కార్యాచరణ నైపుణ్యంతో గైడ్‌హౌస్ తన క్లయింట్లతో కలిసి పని చేస్తుందని తెలిపారు. సరికొత్త ఆలోచనలను పరిశ్రమలను మార్చే పరిష్కారాలుగా మలచడం, సమాజాన్ని పటిష్టం చేయడం, ప్రపంచవ్యాప్తంగా అర్థవంతమైన ప్రభావాన్ని చూపడం మా లక్ష్యమన్నారు.హైదరాబాద్‌లో ఉన్న టాలెంట్, అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ వ్యవస్థ మా వృద్ధికి కీలకం కానున్నాయన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే మా విధానం, అభ్యాసం,అభివృద్ధిలో పెట్టుబడులు, సాంకేతికత,సమాజం పట్ల మా నిబద్ధత ద్వారా గణనీయమైన ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

# సి ఎస్ ఆర్ నిధులతో అన్నానగర్ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు

**మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ సహకారంతో మరమ్మతు పనులు**

**విద్యార్థుల సంక్షేమానికి సంస్థల భాగస్వామ్యం అవసరం: ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, ఆగస్టు 20.(ప్రజా జ్యోతి):** అన్నానగర్ వార్డు-3లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి, మరమ్మతు పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే చొరవతో మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ సి ఎస్ ఆర్ కింద ఈ పనుల బాధ్యతను స్వీకరించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కార్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.పాఠశాలలో చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత సంస్థ ప్రతినిధులను ఎమ్మెల్యే సూచించారు.విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవరీ డే గండిపేట్ వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, గండిపేట్ వార్డు ప్రజలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో భానూపూర్ కమ్యూనిటీ హాల్‌లో సమావేశమై పౌర సమస్యలు, స్థానిక అభివృద్ధి అవసరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రజలు యుజిడి మురుగునీటి వ్యవస్థ,తాగునీటి సరఫరా,రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైయిన్లు,చెరువులు,పారిశుధ్యం, దోమలు,వీధి కుక్కల సమస్యలు, వీధి దీపాలు,కమ్యూనిటీ సౌకర్యాలు,శ్మశాన వాటిక అభివృద్ధి వంటి అంశాలను ప్రస్తావించారు. అలాగే టౌన్ ప్లానింగ్,అనధికార నిర్మాణాలు, అక్రమంగా వ్యర్థాలను వేయడం, విద్యా మౌలిక సదుపాయాలు,పెన్షన్లు,అలాగే చాలా కాలంగా పరిష్కారం కాని ఇతర పౌర సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు ప్రస్తావించిన సమస్యలను కమిషనర్ పరిశీలించి, ప్రాధాన్యతతో సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రాథమిక పౌర సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు,చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను శాఖల సమన్వయంతో పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు.వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, వార్డు స్థాయి పౌర సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

# ఏజెంటిక్ ఏఐ, భారత్-దుబాయ్ వాణిజ్య బలోపేతానికి ఒప్పందాలు




**హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** ఏజెంటిక్ ఏఐ, డీప్‌టెక్ సహకారం, భారత్-దుబాయ్ వాణిజ్య, పెట్టుబడుల బలోపేతం కోసం దుబాయ్ ఛాంబర్స్ నాస్కామ్, ఫెడరేషన్ ఆఫ్ కర్ణాటక ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌కేసీసీఐ)తో రెండు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని దుబాయ్ ఛాంబర్స్ ప్రెసిడెంట్, సీఈఓ హెచ్.ఈ.మహమ్మద్ అలీ రషీద్ లూతా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుబాయ్ ఏజెంటిక్ ఏఐపై దృష్టి భారతీయ టెక్నాలజీ కంపెనీలు, ఆవిష్కర్తలకు కొత్త అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. ఇటీవల తన నేతృత్వం లోని ప్రతినిధి బృందం నాస్కామ్ డీప్‌టెక్, సీఐఐ కర్ణాటక, ఎఫ్‌కేసీసీఐ, ఫిక్కీ కర్ణాటకతో సమావేశమైనట్లు చెప్పారు. నాస్కామ్‌తో ఒప్పందం ఏజెంటిక్ ఏఐ, డీప్‌టెక్ సహకారం, నాలెడ్జ్ షేరింగ్, ఆవిష్కరణలు, వ్యాపార విస్తరణకు, ఎఫ్‌కేసీసీఐతో ఒప్పందం 'వర్చువల్ దుబాయ్ డెస్క్', మార్కెట్ ఎంట్రీ మార్గదర్శకత్వం, బిజినెస్ డెలిగేషన్లకు తోడ్పడనుందని తెలిపారు.

# అంజయ్య నగర్ డివిజన్ లో బస్తీ-బాట కార్యక్రమం లో పాల్గొన్న

## చేవెళ్ల మాజీ శాసన సభ్యులు కెఎస్ రత్నం,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** అనుమతులు లేకుండా 7,8 అంతస్తుల భవన నిర్మాణాలు,రోజు పొంగుతున్న డ్రైనేజీ, పాడైపోయిన రోడ్ లు సమస్యల తో సావాసం చేస్తున్న అంజయ్య నగర్ ,బంజారా బస్తీ వాసులు.సొమ్ము ఒకనిది ,సోకు ఒకనిది అన్న మాదిరి కాంగ్రెస్ ప్రభుత్వ తీరు, 5 కిలోల ఉచిత బియ్యం ఇచ్చే కేంద్ర ప్రభుత్వం మోదీ ఫోటో లేకుండా 1 కిలో ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం,మినిస్టర్ ఫోటోలు వేసుకుని మొత్తం వాళ్ళే ఇచ్చినట్లు బాకాలు కొడుతున్రు...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ లోని ప్రజల సమస్యలను మా భారతీయ జనతా పార్టీ నాయకుల కార్యకర్తల దృష్టికి తీసుకువస్తే ప్రజల తరపున ప్రజా గొంతుకై ప్రభుత్వాన్ని , ప్రభుత్వ అధికారులను నిలదీస్తూ ,మీ సమస్యల పరిష్కారం కోసం మేము చేసే పోరాటానికి సిద్ధం అనే నినాదంతో బస్తీ బాట కార్యక్రమానికి పిలుపునిస్తూ గురువారం అంజయ్య నగర్ డివిజన్ లోని ప్రజల విజ్ఞప్తి మేరకు అంజయ్య నగర్ , బంజారా బస్తీ లలో సమస్యలపై పర్యటించిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేవెళ్ల మాజీ శాసన సభ్యులు రత్నం,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా 7,8 అంతస్తుల భవన నిర్మాణాలు,రోజు పొంగుతున్న డ్రైనేజీ,పాడైపోయిన రోడ్ లు ఇలా పలు సమస్యల తో అంజయ్య నగర్,బంజారా బస్తీ వాసులు సావాసం చేస్తున్నారన్నారు, మా దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది,అలాగే రేషన్ షాపులను కూడా పరిశీలించడం జరిగిందని రేషన్ బియ్యం 6 కిలోలు ఇస్తుంటే మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు బాకాలు కొట్టుకుంటున్నారని, అందులో కేంద్రమే 5 కిలోలు ఉచితంగా ఇస్తుంది అని, ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం 1 కిలో ఇస్తుందని ప్రజలు క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు,అలాగే 5 కిలోలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వానిది కాని,మోదీ ది ఒక్క ఫోటో కూడా లేకపోవడం బాధాకరమన్నారు,రేషన్ కార్డుల పై ముఖ్యమంత్రి,మంత్రుల ఫోటోలు వేసుకుని మోడీ ఫోటో వేయకపోవడం సరైన పద్ధతి కాదన్నారు, అందుకోసమే అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ రేషన్ షాప్ ల వద్ద మోడీ ఫోటోతో పాటు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు తెలియచేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసన తెలపడం జరిగిందని, ఈరోజు నుండి ప్రతి డివిజన్ బస్తీ,కాలనీ లలోని రేషన్ షాప్ ల వద్ద మోడీ ఫోటో లతో పాటు కేంద్ర వాటా గురించి తెలియచేస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని పిలుపునివ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి నాయక్,జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్,సంతోష్ కుమార్,మన్యం కొండ సాగర్, సరోజ రెడ్డి,ఆమని,సాగర్,వెంకటేష్, కిషన్, క్రాంతి,ధనరాజ్, మోహిత్,శంకర్, సంజీవ్,చందు, ఇతర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జీవో 97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

## అబ్దుల్లాపూర్‌మెట్ హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై రాస్తారోకో




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థులు గురువారం ఆందోళనకు దిగారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలోని హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై విద్యార్థులు పెద్ద సంఖ్యలో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.విద్యార్థుల ఆందోళనతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులను ఆందోళన విరమించి రహదారి నుంచి తప్పుకోవాలని కోరారు.అయితే జీవో 97ను ఉపసంహరించుకునే వరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేశారు. దీంతో పోలీసులు విద్యార్థులను పక్కకు తరలించే ప్రయత్నం చేయగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయని వారు ఆరోపించారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు తమపై దాడి చేశారని కొందరు విద్యార్థులు ఆరోపణలు చేశారు.విలీనం వద్దు.. జీవో 97 రద్దు చేయాలి.పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళనకారులు పేర్కొన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిగణనలోకి తీసుకుని జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.విద్యార్థుల ధర్నా, పోలీసుల జోక్యంతో జాతీయ రహదారిపై కొంతసేపు తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## షాద్నగర్‌లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**షాద్ నగర్, ఆగస్టు 20(ప్రజాజ్యోతి):**దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు నడిపించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఫరూక్‌నగర్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశంలో సాంకేతిక విప్లవానికి బాటలు వేశారని తెలిపారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో తీసుకొచ్చిన సంస్కరణలు దేశ అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. నేడు యువత జీవితంలో సెల్‌ఫోన్, కంప్యూటర్ వంటి సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారడానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదులు కూడా కారణమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆసుపత్రిలో రోగులను పరామర్శించి, వారికి సేవలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో ఏడబ్ల్యూఎస్ బిల్డర్ లాఫ్ట్ కార్యక్రమం




**హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రజా జ్యోతి) :** డెవలపర్లు, విద్యార్థులు, టెక్ నిపుణుల కోసం ఏడబ్ల్యూఎస్ బెర్లిన్, హైదరాబాద్, సావో పాలోలో కొత్త ఏడబ్ల్యూఎస్ బిల్డర్ లాఫ్ట్ ను ప్రారంభించనున్నట్లు ఏడబ్ల్యూఎస్ డెవలపర్ ఎక్స్‌పీరియన్స్ డైరెక్టర్ డేవిడ్ నాలీ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బిల్డర్లు కలిసి ప్రాజెక్టులు నిర్మించుకుని, పరస్పరం నేర్చుకునే వేదికలుగా ఇవి నిలుస్తాయని తెలిపారు. ఇక్కడ ఉచిత వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు, పిచ్ నైట్స్, నెట్‌వర్కింగ్, కో-వర్కింగ్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బెర్లిన్‌లో డిజిటల్ సార్వభౌమత్వం, సెక్యూరిటీపై కార్యక్రమాలు, హైదరాబాద్‌లో ఏఐ, క్లౌడ్-నేటివ్ టెక్నాలజీలపై శిక్షణ; సావో పాలోలో డెవలపర్లు, యూనివర్సిటీలు, స్టార్టప్‌లకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

# నేటి యువతకు ఆదర్శం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

### ఆయన జయంతి సందర్భంగా నోములలో ఘన నివాళులు

### మాజీ ప్రధాని సేవలు మరువలేనివి విష్ణువర్ధన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** దేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నోముల గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంచాల మండలం, నోముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లాటి రవీందర్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవలు చేశారని, దేశంలోకి ఐటీ రంగాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. దేశం అభివృద్ధి కోసం దేశ ప్రజల కోసం ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు భారతదేశ రూపురేఖలే మార్చేశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, వార్డ్ మెంబర్స్ ఎంపల తిరుమలరెడ్డి, పల్నాటి జంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు మోకిలా ఉపేందర్ రెడ్డి, మోకిళ్ళ బుచ్చిరెడ్డి, కసరమౌని రాజేష్, చిమ్మనమోని కృష్ణ, విజయకుమార్, మంగళవారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైవ్ స్టార్ నాణ్యత రేటింగ్‌తో ఎస్కీ ప్రతిష్టాత్మక ఘనత

**శేరిలింగంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**



హెచ్ వై ఎమ్ ఇంటర్నేషనల్ ఆడిట్ ఆర్గనైజేషన్ జరిపిన ఆడిటింగ్ లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా కు ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ రావడం ఆనందంగా ఉందని డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవల్ అన్నారు. నాణ్యత, భద్రత, పర్యావరణం ఇంధన నిర్వహణలో ఎస్కి సాధించిన సరిఫికేట్స్ ను హెచ్ వై ఎమ్ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య ఆలపాటి ఎస్కీ డైరెక్టర్ కు ఆయన ఛాంబర్లో గురువారం 20 ఆగస్టు, 2026న అందచేశారు.హెచ్ వై ఎమ్ ఇంటర్నేషనల్ ఆడిట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఆడిట్ లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా కు ఎన్విరాన్మెంట్ స్టాండర్డ్స్ లో ఐ ఎస్ ఓ 14001:2015, క్వాలిటీ స్టాండర్డ్స్ లో ఐ ఎస్ ఓ 9001:2015, మానేజిమెంట్ స్టాండర్డ్స్ లో ఐ ఎస్ ఓ 45001:2018, ఎనర్జీ స్టాండర్డ్స్ లో ఐ ఎస్ ఓ 50001:2018 తో పాటుగా .ఎస్కీ కు సేఫ్ ప్లేస్ సర్టిఫికెట్ కూడా అందచేయడం గర్వశీగా ఉందని డైరెక్టర్ తెలిపారు. ఇంతటి ఉన్నత ఫలితాలు సాధించిన ఎస్కి కృషిలో అన్ని డివిజన్స్ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్ అధికారులు, ఫ్యాకల్టీ, ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది వున్నారని, వారందరికీ తన హృదయ పూర్వక అభినందనలు తెలియచేస్తున్నట్లు కల్నల్ హర్పాల్ సింగ్ తెలిపారు

# ఉప్పల్ మహంకాళి ఆలయంలో ఘనంగా బోనాల సందడి



**ఉప్పల్,ఆగస్టు20,ప్రజాజ్యోతి:** గురువారం ఉప్పల్ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజు బిజెపి సీనియర్ నాయకులు రావుల బాలకృష్ణ గౌడ్ హబ్సిగూడ నాయకులు కక్కిరేణి చేతన హరీష్ పుప్పాల వెంకటేశ్వర్లు మహంకాళి ఉదయభాను శ్రీరామ్ జ్యోతి విజేత సదాయి రావుల అఖిలేష్ గౌడ్, అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు, ఆలయ కమిటీ చైర్మన్ తెలకల మోహన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు ఎల్బీఎస్ఈ ప్రభాకర్ ను శాలువాతో సన్మానించే జ్ఞాపకం అందజేయడం జరిగింది

# కేటీఆర్ చొరవతో జన్వాడ ప్రాథమికోన్నత పాఠశాలకు మహర్దశ

**విద్యార్థుల జీవితం తరగతి గది నుండి ప్రారంభం అవుతుంది.....**

**మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి.**







**శంకర్ పల్లి : ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ):** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనను అందించేందుకు విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకురావాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని జన్వాడ గ్రామంలో శిథిలావస్థకు చేరిన ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులు రూ. 5 కోట్లతో నిర్మించిన భవనాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల జీవితం తరగతి గది నుండి ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్కరూ ఈ స్థాయి నుంచే వెళ్లి ఎన్నో ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారని అన్నారు. మండలంలోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం జన్వాడలోని ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకొని అధునాతన సౌకర్యాలతో భవనాన్ని నిర్మించి విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. కాగా సిరిసిల్ల లోని మరో ప్రభుత్వ పాఠశాలను కూడా ఇండస్ స్కూల్ వారు దత్తత తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో జన్వాడ ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఎన్నో రకాల ఇబ్బందులకు గురి అయ్యారని, తరగతి గదులు కూడా బీటలు వారి, పై కప్పు పెచ్చులు ఊడి ఉండేవని గ్రామస్తులు కేటీఆర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి భవన నిర్మాణానికి చొరవ చూపి సంవత్సరంలోగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. కాగా జిల్లా పరిషత్ పాఠశాల భవనం కూడా త్వరలోనే అన్ని హంగులతో నిర్మించేందుకు కృషి చేయడం జరుగుతుందని కేటీఆర్ హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నాయకులు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరిచే విధంగా ఉండాలని, ఎంతోమంది పేద, మధ్య కుటుంబాల వారు ప్రైవేట్ పాఠశాలలకు పంపలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రతి ప్రాంతంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం తమ పరిసరాలలోని ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్ ను అందించడం జరుగుతుందని అన్నారు. జన్వాడ పాఠశాలకు గతంలో మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా రూ .2 కోట్లు మంజూరు కావడం జరిగిందని, అనివార్య కారణాలవల్ల నిధులు వాడుకోలేకపోయామని తెలిపారు. దాతల సహకారంతో ఇంత అధునాతనమైన భవనాన్ని నిర్మించడం నియోజకవర్గంలో మొదటిసారి అని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాను కూడా నిరంతరం పాటుపడతానని, ఇంద్రారెడ్డి నగర్ నుంచి వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో రాజకీయాలను పక్కనపెట్టి అందరూ ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధికి ముందుకు రావాలని సూచించారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌడ చర్ల వెంకటేష్, ప్రశాంత్ యాదవ్ విద్యార్థుల కోసం తమ సొంత నిధులతో అందించిన (50) సైకిలను విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా అందించారు. మిగతా వారికి త్వరలోనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ సీఈవో లెఫ్టినెట్ జనరల్ అర్జున్ రే, ప్రిన్సిపల్ ఫరీదా, మండల విద్యాశాఖ అధికారి రవీందర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దైవాదినం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు తలారి మైసయ్య, తలారి నాగేందర్, మాజీ సర్పంచ్లు రవీందర్ గౌడ్, పొడవు శ్రీనివాస్, దోసాడ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్,ప్ మాజీ ఏం సి వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, మాజీ ఎంపీపీలు మాల చిన్న నరసింహులు, ధర్మాన్న గారి గోవర్ధన్ రెడ్డి, మండల బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి, బొల్లారం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ , కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులూరు బద్దం శశిధర్ రెడ్డి, చంద్రమౌళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నాయకులు మోత్కుపల్లి అశోక్, వాసుదేవ్ కన్నా తదితరులు పాల్గొన్నారు.

# మూసి అభివృద్ధి, సుందరీకరణ కోసం భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం పూర్తి న్యాయం

**త్వరలో పబ్లిక్ డొమిన్లోకి మూసి డిపిఆర్**

**మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి**

**భూములు కోల్పోతున్న ఉప్పరపల్లి, హైదర్గూడా రైతులకు, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్ఆర్ ఢీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి**

**రాజేంద్రనగర్, ఆగష్టు 20 (ప్రజా జ్యోతి)** మూసి అభివృద్ధి, సుందరీకరణ కోసం భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి అభివృద్ధి సుందరీకరణ కోసం భూములు కోల్పోతున్న రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ఉప్పరపల్లి, హైదర్గూడా రైతులకు, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన నాయకులు నాయకులు.

మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ మొదటి దశ గాంధీ సరోవర్ ప్రాజెక్టు లో భూములు కోల్పోతున్న ఉప్పరపల్లి, హైదర్గూడా రైతులు , బాధితుల తరపున పలువురు ప్రముఖులు కార్యాలయంలో చైర్మన్ నరసింహారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. తమకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధరలను అనుసరించి పరిహారం భారీగా ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మూసి ప్రక్షాళన, గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ త్వరలో పబ్లిక్ డొమిన్ లో ప్రదర్శిస్తామని వెల్లడించారు. మూసి అభివృద్ధి, సుందరీకరణ కోసం భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు చారిత్రాత్మకమైనదని, హైదరాబాద్ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి అని అన్నారు. ఈ ప్రాజెక్టు అభివృద్ధికి రైతులు స్థానిక ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని కోరారు. ఈ ప్రాజెక్టుతో మూసి నది



రూపురేఖలు మారిపోతాయని అన్నారు. చట్టాన్ని అనుసరించి భూములు కోల్పోతున్నరైతులకు, వ్యక్తులకు ఆమోదయోగ్యమైన పరిహారమివ్వనున్నట్లు ఆయన భరోసా ఇచ్చారు. ఎవరికి అన్యాయం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మూసి నది అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళిక డీటేల్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధమైందని, దానిని త్వరలో పబ్లిక్ డోమెన్, వెబ్ సైట్లో ఉంచనున్నట్లు నరసింహారెడ్డి తెలిపారు.

# రోడ్డుకు విముక్తి.. ఆక్రమణలకు చెక్

**దానియాలగుట్ట--ఇందిరానగర్ ప్రధాన రహదారిపై ప్రత్యేక డ్రైవ్**

**ఆక్రమణలు తొలగించి..**

**రెండు వైపులా వాహనాల రాకపోకలకు మార్గం సుగమం**







బోయిన్ పల్లి, ఆగస్టు20.(ప్రజా జ్యోతి): రహదారి ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దానియాలగుట్ట--ఇందిరానగర్ ప్రధాన రహదారిపై ప్రత్యేక ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. బేగంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంతో పాటు ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న అక్రమ ఆక్రమణలను అధికారులు తొలగించారు. దీంతో ఇంతకాలం ఆక్రమణలతో కుంచించుకుపోయిన రహదారి పూర్తిగా అందుబాటులోకి వచ్చింది.

**రెండు వైపులా ట్రాఫిక్‌కు అవకాశం**

ఆక్రమణల కారణంగా గతంలో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు ఒకవైపు మాత్రమే సాగేవి. తాజాగా ఆక్రమణలను తొలగించడంతో రహదారి వెడల్పు అందుబాటులోకి వచ్చి రెండు వైపులా వాహనాలు సాఫీగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహనదారులకు, స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడంతో పాటు రహదారి భద్రత మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ టి.ఎల్. రమేష్ కుమార్, బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస్, ఆర్ఎస్ఐ అశోక్ రెడ్డి, బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో పాటు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు ఆక్రమణలు లేని రహదారులు, సాఫీగా సాగే ట్రాఫిక్, సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లను నిరంతరం కొనసాగిస్తామని తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు తెలిపారు.

# రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి నివాళి

**నేటి సాంకేతిక విప్లవానికి ఆయన వేసిన పునాదులే కారణమన్న ఎమ్మెల్యే**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి రాజీవ్ అందించిన సేవలను స్మరించుకున్నారు. యువత, సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్‌గాంధీ చేసిన కృషి కారణంగానే టెక్నాలజీలో దేశం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. దేశ ప్రగతి కోసం ఆయన చూపిన మార్గాన్ని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో తమకంటూ ఒక ఒక స్థానాన్ని గుర్తింపును తెచ్చుకునేలా యువత ముందు అడుగు వేయాలని ఎమ్మెల్యే అన్నారు.

# రాగం సుజాత యాదవ్ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన

**మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు కీ.శే. రాగం సుజాత యాదవ్ మృతి పట్ల మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ మేరకు నల్లగండ్లలోని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వగృహానికి విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి,రాగం నాగేందర్ యాదవ్ ని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటాన్ని ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాగం సుజాత యాదవ్ మహిళా సాధికారత కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. వారు లేని లోటు ఎవరూ భర్తీ చేయలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.

# త్యాగమూర్తి రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహణ



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి )** దేశం కోసం ప్రాణాలు బలిదానం చేసిన త్యాగమూర్తి మాజీ ప్రధాని కీర్తిశేషులు రాజీవ్ గాంధీ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ మద్దుమ్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో కీర్తిశేషులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాస్తే ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రక్షక బటు డు తూటాలకు బలి ఐ దేశ ప్రజల కోసం రక్తం చిందించారు దేశ ప్రజలు శ ఇందిరా గాంధీ మరణంతో బాధపడుతూ ఉంటే తన తల్లి మరణాన్ని జీర్ణించుకొని దేశ ప్రజల కోసం ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన రాజీవ్ గాంధీ దేశంలో ఉగ్రవాదాన్ని భారత సార్వభౌత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుటకు కృషి చేశారు దేశాల్లోనే భారతదేశం గొప్ప సాంకేతిక దేశంగా టెక్నాలజీని అభివృద్ధి చేసి నిలిచారు భారత ప్రజల గురించి ఉగ్రవాదుల దాడులకు వీరమరణం పొందిన తల్లి కొడుకును ప్రజలు మరువలేరని వారి త్యాగాల వలన బలిదానాల వలన దేశం సురక్షంగా ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయకత్వం మతోన్వాదులకు దేశ విచ్చిన్న కర శక్తులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నారని దేశం కోసం రక్తం చిందించిన గాంధీ కుటుంబాలకు అండగా ప్రజలు నిల్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా కాంగ్రెస్ నాయకులు మంగ జయమ్మ సులోచన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# విద్య వ్యవస్థలో సమూల మార్పులు

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న చైర్పర్సన్





**తాండూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలోనే సమూల మార్పులు తీసుకురావలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టెందుకు అనేక కార్యక్రమాలను రూపొందించిందని తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజబాల్ రెడ్డి చెప్పారు.తాండూరు పట్టణంలోని 28వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ మల్లేశం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ని విద్యార్థులకు మంచి విద్యార్థితో పాటు విద్యార్థుల ఎదుగుదలకు కావలసిన పోషక ఆహారం తేచాలన్న లక్ష్యంతో ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఏక రూప దస్తులు అల్పాహారం అందజేయడం జరిగింది అన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువ లేనిదేన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించాలన్న ఆశయాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు నిజం చేయాలని స్థానిక ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, స్థానిక కౌన్సిలర్, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 20 : వికారాబాద్ జిల్లా చౌడప్ప మండల కేంద్ర పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో ఘనంగా భారత మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని చౌడాపూర్ మండలంలోని చాకల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి,ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు,యువతకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ గాంధీ చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలు,ఆలోచనలు నేటి యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన కలలుగన్న ఆధునిక,అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చాకల్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్,గ్రామ యువజన సంఘం అధ్యక్షులు బాలరాజ్,మాజీ అధ్యక్షులు మేకల వెంకటయ్య,చంద్రశేఖర్,రాములు,బొక్క చెన్నయ్య,నర్సింలు, ఆంజనేయులు, శ్రీనివాసులు, చంద్రయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా కొనసాగుతున్న డబుల్ రోడ్డు పనులు

రూ.32 కోట్లతో బషీరాబాద్--కరణ్‌కోట్ డబుల్ రోడ్డు

మట్టి పనులు పూర్తి.. కంకర పనులు ప్రారంభం

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రాంత ప్రజలు







**బషీరాబాద్, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** బషీరాబాద్--కరణ్‌కోట్ డబుల్ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ.32 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ రహదారి పనుల్లో భాగంగా పలుచోట్ల కల్వర్టుల నిర్మాణంతో పాటు మట్టి పనులు పూర్తి చేసి, ప్రస్తుతం కంకర పనులను ప్రారంభించారు. ఎంఎంఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఆధ్వర్యంలో రోడ్డు పనులు జోరుగా కొనసాగుతున్నాయి. వచ్చే సంవత్సరంలో ఇట్టి పనులు పూర్తవచ్చని ఎంఎంఆర్ కన్స్ట్రక్షన్ సిబ్బంది తెలిపారు.జీవన్గి నుంచి తాండూర్ వరకు సుమారు 18 కిలోమీటర్ల అవుతుందని బషీరాబాద్, జీవన్గి, క్యాద్గిర, గంగ్వార్,నవాంద్గి తదితర ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడనుంది. రోడ్డు పనులు పూర్తయితే తాండూర్‌కు తక్కువ సమయంలో చేరుకునే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డికి ఆ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రహదారి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. ఎర్రమట్టి పనులు పూర్తితో గురువారం బషీరాబాద్ పోచమ్మ టెంపుల్ నుంచి కంకర పనులు ప్రారంభమయ్యాయి. ఇట్టి కార్యక్రమంలో ఎంఎంఆర్ ఇన్చార్జి భాస్కర్, సిబ్బంది ఆరిఫ్, అమర్నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొంపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కొంపల్లి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి** భారత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను కొంపల్లి డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, ఉపేందర్, పూర్ణచందర్, అంజి, అశోక్ రెడ్డి, జై బేరి గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, సాంకేతిక రంగంలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.

# రాజీవ్ గాంధీతోనే దేశంలో సాంకేతిక విప్లవం

మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**శామీర్ పేట్, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి)** రాజీవ్ గాంధీతోనే దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది పడిందని ముదుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని వీరారెడ్డి విగ్రహం వద్ద మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని రాజీవ్‌గాంధీ పరితపించారన్నారు. దేశ సమగ్రత, ఐకమత్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 18 సంవత్సరాలు వయస్సు దాటిన యువతకు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ఆయన చేసిన సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, నేడు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, ఇర్రి రవీందర్ రెడ్డి, వైద్యనాథ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాలరావు, జర్రిపోతుల నర్సింహులు, భూపాల్, నర్సారెడ్డి, గురువయ్య, బసవ రెడ్డి, కటికెల గోపి, రమేష్, మహేష్, దామోదర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బాలకృష్ణ, నర్సింహులు, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, జైపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వీరేశం గుప్తా, లక్ష్మణ్, విష్ణు రెడ్డి, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిజ్ఞాసలో జీడీసీ విద్యార్థుల సత్తా




**చేవెళ్ల, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):** 'జిజ్ఞాస 2025--26' రాష్ట్రస్థాయి కార్యక్రమంలో చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. రాష్ట్రస్థాయి వేదికపై తమ ప్రాజెక్టులు, వినూత్న ఆలోచనలు, సృజనాత్మకతను ప్రదర్శించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. విద్యార్థుల ప్రతిభపై కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. డా. రఫియా సుల్తానాకు అభినందనలు విద్యార్థులను రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సన్నద్ధం చేయడంలో రసాయన శాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డా. రఫియా సుల్తానా అందించిన మార్గదర్శకత్వాన్ని కళాశాల వర్గాలు ప్రశంసించాయి. ప్రాజెక్టుల రూపకల్పన నుంచి ప్రదర్శన వరకు ఆమె ఇచ్చిన సూచనలు, ప్రోత్సాహం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు.

**ప్రతిభకు 'జిజ్ఞాస' వేదిక**

విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంచేందుకు 'జిజ్ఞాస' వంటి కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని కళాశాల వర్గాలు తెలిపాయి. తరగతి గది బోధనకు ప్రాయోగిక అనుభవాలను జోడించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కొత్త ఆలోచనలు పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక, బోధనేతర సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి విద్యా, పరిశోధనా కార్యక్రమాల్లో పాల్గొని కళాశాలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. డా. రఫియా సుల్తానాకు, విద్యార్థులకు కళాశాల కుటుంబం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువ లేనివి

తాండూరు పట్టణంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ప్రపంచం మెచ్చిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ



**తాండూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి :-** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని తాండూర్ పట్టణం రాజీవ్ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దివంగత నేత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందడం కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు.దేశ ఆధునీకరణ కోసం రాజీవ్ గాంధీ అందించిన సేవలు నేటి యువతకు ఎంతో పడుతుందని పేర్కొన్నారు. భారత దేశానికీ అత్యాధునిక టెక్నాలజిని తీసుకొచ్చిన మహానీయుడు భారత మాజీ ప్రధాని అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ , కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షుడు నాగరాజు,జుభ్నీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి ఉత్సవాలు జరిపిన డేగల సతీష్ బాబు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి )** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా, హెచ్ ఎం టీ కాలనీలోని నిర్మాణ్ కు చెందిన మానసిక మరియు శారీరక వైకల్యాలతో ఉన్న చిన్నారులతో కేక్ కట్ చేసి, వారికి పండ్లు పంపిణీ చేసిన డేగల సతీష్ బాబు బృందం పాల్గొని, చిన్నారులతో కొంత సమయం గడిపి, వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావడం ఎంతో ఆనందం.
రాజీవ్ గాంధీ సేవలు, దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని డేగల సతీష్ బాబు పేర్కొన్నారు.

# ఐడిపీఎల్ చౌరస్తాలో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి )** రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా ఐడిపిఎల్ చౌరస్తా వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా నిర్వహించిన రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ , మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు , బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ , సాయిబాబా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ భాస్కర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాంద్ భాషా , పాలకృష్ణ మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి, కంప్యూటర్ మరియు టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి బలమైన పునాది వేశారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ ఆధునిక భారత నిర్మాణానికి కృషి చేశారు. యువతే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన రాజీవ్ గాంధీ సేవలు, ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకం.రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజాసేవలో కొనసాగుదాం.

# రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గిరి నగర్ డివిజన్ లోని ఐడిపిఎల్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బుయ్యని శివకుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ మరియు జయంతి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి కలిసి పాల్గొన్న లిమాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్,మాజీ కార్పొరేటర్ గౌరీష్ , పాలకృష్ణ ,జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ బొట్ల విజయ్ కుమార్, గిరి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకరావు,రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలీల్ ఖాన్, పేట్ బషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, గణేష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్, బహదూర్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు గణేష్, జాకీర్, సీనియర్ నాయకులు జేమ్స్, మేకల ఎల్లయ్య, పాషా మరియు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గిరి నగర్ డివిజన్ ఇందిరా గాంధీ నగర్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను, యువతకు ప్రాధాన్యతనిస్తూ సాంకేతిక రంగంలో తీసుకొచ్చిన మార్పులను స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, దేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులర్పించారు.

# పోచారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభం
పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి హామీ
ఇప్పటిదాకా అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారించా...
సోషల్ మీడియాలో పిచ్చి ప్రేలాపనలపట్ల ఇకపై భరతం పడతాం
తీరుమారకపోతే మా కార్యకర్తలే ఉరికించి తంతారు
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక...

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఇప్పటివరకు దృష్టి సారించానని... ఇకమీదట పిచ్చి ప్రేలాపనలు చేస్తున్న వారి భరతంపడతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.1.05కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ముందుగా రూ.20కోట్ల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. పంచాయతీ సిబ్బందితో సరదాగా సంభాషిస్తూ వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని, రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే, మరో రూ.20లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, రూ.10లక్షలతో సీసీ రోడ్డ నిర్మాణానికి మల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో లబ్ధిదారులతో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి గృహప్రవేశం చేశారు. ఏళ్లతరబడిగా దోచుకున్న వారికి... కోట్లరూపాయలు తెచ్చి తాను అభివృద్ధి చేస్తుంటే కడుపుమంటగా ఉందన్నారు. అందుకే సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై తీరు మారకుంటే తాట తీయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇదేతీరుగా వ్యవహరిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఉరికించి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి,




పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేష్, టెంపుల్ చైర్మన్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నేతలు ముత్యాల రాజశేఖర్ రావు, తాళ్లపల్లి చిన్న, పండి మహేందర్, వెంకటేష్, సిద్ధు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న బాల్‌రాజ్ పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు అప్పగింత

వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి వెంకట్

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 20 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ సంతలో దొరికిన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించి నిజాయితీ,మానవత్వాన్ని చాటుకున్న బోయిని బాల్‌రాజ్‌ను పరిగి డీఎస్పీ శ్రీనివాస్,సీఐ కొండల్‌రెడ్డి అభినందించారు. చౌడాపూర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన వారపు సంతకు వీరాపూర్ పందివనంపల్లి గ్రామానికి చెందిన సుజాత అనే మహిళ వచ్చింది.ఈ క్రమంలో ఆమె వద్ద ఉన్న బంగారు నాను కమ్మలు మార్కెట్‌లో పోగొట్టుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి మార్కెట్ మొత్తం వెతికినా ఆభరణాలు లభించలేదు.గురువారం ఉదయం చౌడాపూర్ మండల కేంద్రానికి చెందిన బోయిని బాల్‌రాజ్,తండ్రి భీమయ్యకు ఆ బంగారు ఆభరణాలు దొరికాయి.వెంటనే ఆయన గ్రామ ప్రజలకు సమాచారం అందించి,వారి సహకారంతో ఆభరణాలను పరిగి పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాస్,సీఐ కొండల్‌రెడ్డికి అప్పగించారు.అనంతరం బాధితురాలు సుజాత,ఆమె భర్త శ్రీనివాస్‌ను పరిగి డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి,డీఎస్పీ శ్రీనివాస్,సీఐ కొండల్‌రెడ్డి చేతుల మీదుగా పోగొట్టుకున్న బంగారు ఆభరణాలను వారికి తిరిగి అందజేశారు.ఈ సందర్భంగా నిజాయితీగా వ్యవహరించిన బోయిని బాల్‌రాజ్‌ను డీఎస్పీ శ్రీనివాస్,సీఐ కొండల్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ బాల్‌రాజ్ మాదిరిగా మంచితనం,మానవత్వంతో వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు.బాల్‌రాజ్ నిజాయితీని



పలువురు ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్,సీఐ కొండల్‌రెడ్డి,శంకరయ్య,వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బి.వెంకటేష్,పరిగి చేందు శంకరయ్య, సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోచారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభం
పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి హామీ
ఇప్పటిదాకా అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారించా...
సోషల్ మీడియాలో పిచ్చి ప్రేలాపనలపట్ల ఇకపై భరతం పడతాం
తీరుమారకపోతే మా కార్యకర్తలే ఉరికించి తంతారు
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక...

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఇప్పటివరకు దృష్టి సారించానని... ఇకమీదట పిచ్చి ప్రేలాపనలు చేస్తున్న వారి భరతంపడతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.1.05కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ముందుగా రూ.20కోట్ల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన





భవనాన్ని ప్రారంభించారు. పంచాయతీ సిబ్బందితో సరదాగా సంభాషిస్తూ వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.అలాగే గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని, రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే, మరో రూ.20లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, రూ.10లక్షలతో సీసీ రోడ్డ నిర్మాణానికి మల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో లబ్ధిదారులతో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి గృహప్రవేశం చేశారు. ఏళ్లతరబడిగా దోచుకున్న వారికి... కోట్లరూపాయలు తెచ్చి తాను అభివృద్ధి చేస్తుంటే కడుపుమంటగా ఉందన్నారు. అందుకే సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై తీరు మారకుంటే తాట తీయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇదేతీరుగా వ్యవహరిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఉరికించి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేష్, టెంపుల్ చైర్మన్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నేతలు ముత్యాల రాజశేఖర్ రావు, తాళ్లపల్లి చిన్న, పండి మహేందర్, వెంకటేష్, సిద్ధు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిభట్ల సర్కిల్ డిసి కార్యాలయంలో ఘనంగా బోనాల వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు20(ప్రజా జ్యోతి)** తుర్కయంజాల్, రాగన్నగూడలోని ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో గురువారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకుని కార్యాలయ మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వయంగా మహిళా సిబ్బంది తలపై బోనాలను ఉంచి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అంతా కలిసి సమీపంలోని అమ్మవారి ఆలయానికి భక్తిశ్రద్ధలతో బయలుదేరి వెళ్లారు. ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో, ఆధ్యాత్మిక విశ్వాసాలతో ముడిపడిన గొప్ప పండుగ అని పేర్కొన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి బోనం సమర్పించడం ద్వారా ప్రజలు సుఖసంతోషాలు, ఆరోగ్యం,శాంతి,సుభిక్షం కలగాలని కోరుకుంటారని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.కార్యాలయంలో ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను కలిసికట్టుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల్లో ఆధ్యాత్మిక భావనతో పాటు పరస్పర స్నేహభావం, ఐక్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఆలయానికి తరలివెళ్లడంతో కార్యాలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో ఏఎంసి శ్రీనివాస్, రమేష్, డి ఈ బిక్షపతి, ఏఈ చంద్రశేఖర్,నరేష్, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ సెక్షన్ అధికారులు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బషీరాబాద్ మండలంలో ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



**బషీరాబాద్, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బోజ్యా నాయక్ తండాలో గురువారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ శాంతి గోపాల్, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి ఏం సి వై చైర్మన్ చందర్ నాయక్ , వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ , రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ ఆధునిక భారత నిర్మాణానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 13వ వార్డులో మురుగు కాలువల శుభ్రతకు ప్రత్యేక చర్యలు

జేసీబీతో చెత్త తొలగింపు -- కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ చొరవ





**పరిగి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గత వర్షాల కారణంగా ప్రధాన మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో బీసీ కాలనీ, ఖాన్ కాలనీలలోని ప్రధాన మురుగు కాలువలను శుభ్రపరిచారు. వర్షాల కారణంగా కాలువలు చెత్తతో నిండిపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ స్వయంగా అక్కడికి చేరుకుని శుభ్రత పనులను పర్యవేక్షించారు. జేసీబీ ద్వారా కాలువల్లోని చెత్తను తొలగించి నీటి ప్రవాహాన్ని సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జగన్, కాలనీవాసులు కురువ నరేందర్, నసీర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి)** ప్రపంచంలో నేడు విద్యకున్న ప్రాముఖ్యతను వయోజనులకు వివరించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలని అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి కోరారు. గురువారం ఉల్లాస్ అమ్మకు అక్షరమాల పై ఆర్పి లకు,అంగన్వాడీ టీచర్లకు కార్యక్రమం అమలు, విధానంపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ పీడీ సాంబశివరావు మాట్లాడుతూ..అందరికీ విద్యా ప్రాధాన్యం, వయోజన విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, నిరక్షరాస్యతతో కలిగే సమస్యలు, మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలపై శిక్షణ, వయోజన విద్యా ప్రాముఖ్యతను వివరించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ అనిత, మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ సత్యనారాయణ, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు లావణ్య, ఏడిఎమ్ సీ ఉమేష్, సీసీ నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం తో కొనుగోలు చేసిన రూ.71 లక్షల స్వీపింగ్ మెషిన్ ఎక్కడ?

**53,56 డివిజన్ ల బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా.**

**ప్రజాధనంపై లెక్క చెప్పాలని బిజెపి నాయకుల డిమాండ్**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు20(ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల శుభ్రత కోసం రూ.71 లక్షల ప్రజాధనంతో కొనుగోలు చేసినట్లు చెబుతున్న స్వీపింగ్ మెషిన్ అదృశ్యమైన వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నప్పటికీ పారిశుద్ధ్య నిర్వహణలో యంత్రం వినియోగం కనిపించకపోవడంపై బీజేపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం ఆదిభట్ల--రాగన్నగూడ సర్కిల్‌లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట బీజేపీ53.56 డివిజన్ ల బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.

కాగితాల్లో కొనుగోలు.. క్షేత్రస్థాయిలో జాడేది?

మున్సిపాలిటీ రికార్డుల్లో రూ.71 లక్షలతో స్వీపింగ్ మెషిన్ కొనుగోలు చేసినట్లు ఉన్నప్పటికీ.. ఇప్పటివరకు మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై ఆ యంత్రం కనిపించలేదని బీజేపీ నాయకులు ఆరోపించారు. యంత్రం కొనుగోలు నిజంగానే జరిగిందా? జరిగితే ప్రస్తుతం ఎక్కడ ఉంది? దాని వినియోగానికి సంబంధించిన లాగ్‌బుక్‌లు, బిల్లులు, నిర్వహణ ఖర్చుల వివరాలేమిటి? అంటూ అధికారులను ప్రశ్నించారు. "ప్రజల కళ్లకు కనిపించని యంత్రం.. కాగితాలపై మాత్రం పరుగులు తీస్తోందా?" అని నిలదీశారు.

**ప్రజాధనానికి లెక్క చెప్పాల్సిందే**

బీజేపీ 53, 56 డివిజన్ల అధ్యక్షులు శ్రీ ఎలిమినేటి నరసింహారెడ్డి




ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "ప్రజాధనం దోపిడీ ఆగాలి", "స్వీపింగ్ మెషిన్ ఎక్కడ?" అంటూ నినాదాలు చేశారు. కొనుగోలు ప్రక్రియ నుంచి చెల్లింపుల వరకు ప్రతి అంశాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తి ప్రజల కళ్ల ముందే ఉండాలని, దాని జాడ తెలియకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు చేశారా? లేక బిల్లులకే పరిమితమా? ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసినట్లు చెబుతున్న రూ.71 లక్షల స్వీపింగ్ మెషిన్ కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు. "మెషిన్ కొనుగోలు చేసి ఉంటే వెంటనే ప్రజల ముందుకు తీసుకురావాలి. లేకపోతే ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయన్న అనుమానాలు మరింత బలపడతాయి" అని అన్నారు. కొనుగోలు, బిల్లులు, చెల్లింపులు, వినియోగానికి సంబంధించిన పూర్తి రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవహారంలో అక్రమాలు తేలితే సంబంధిత అధికారులపై, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాధనాన్ని కాపాడే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. స్వీపింగ్ మెషిన్‌ను వెంటనే ప్రజల ముందుంచి దాని వినియోగంపై స్పష్టత ఇవ్వాలని బీజేపీ శ్రేణులు డిమాండ్ చేశాయి. అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీ నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. అనంతరం తుర్కయంజాల్ 53,56 డివిజన్ ల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాధనం అన్యాక్రాంతం కాకూడదనేదే తమ అభిమతమన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏ వీధిలోను ఏ రోడ్డుపైన ప్రజలకు కనిపించలేదని, మిషన్ లేకుండానే కాగితాల్లో బిల్లులు సృష్టించి ప్రజాధనాన్ని దోచుకున్నారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి అన్నారు, అధికారుల పాలకుల నిర్లక్ష్యం అవినీతిని నిలదీయడానికి ఈ ధర్నా చేపట్టినట్లు ఆయన తెలిపారు. కనీసం రెండు నెలల సమయం తీసుకుని స్వీపింగ్ మిషన్ తీసుకువచ్చిన తమకు అభ్యంతరం ఉండేది కాదని, రెండున్నర సంవత్సరాల గడిచిపోయిన మిషన్ రాకపోవడంతో సిబ్బంది కూడా ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. సాధ్యమైనంత త్వరగా మిషన్ ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువస్తే సంతోషిస్తామన్నారు. అనంతరం ఆదిభట్ల సర్కిల్ 15 డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ 2023 సంవత్సరం చివరిలో టెండర్ ప్రకారం సూపర్ మిషన్ సంస్థ వారు టెండర్ దక్కించుకొని స్వీపింగ్ మిషన్ పంపించడం జరిగింది అన్నారు. అనంతరం స్వైపింగ్ మిషన్ మరమ్మతులు రావడంతో చైర్ పర్సన్స్ కౌన్సిలర్లు నాణ్యతలేని మిషన్ తమకు అవసరం లేదని, కొత్త మిషన్ పంపించాలని చెప్పడంతో తిరిగి మరో స్వైపింగ్ మిషన్ పంపించమనడంతో అది కూడా మునుపటి మిషన్ కన్నా కెపాసిటీ తక్కువగా ఉన్నదని రిటర్న్ చేయడం జరిగిందన్నారు. మరో కొత్త మిషన్ తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నదని రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొరకు జిహెచ్ఎంసి కమిషనర్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని,మరో రెండు మూడు రోజుల్లో స్లీపింగ్ మిషన్ అందుబాటులోకి వస్తుందని డిసి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నోముల దయానంద్ గౌడ్,కొత్త అశోక్ గౌడ్, కొత్త రామ్‌రెడ్డి,బచ్చిగళ్ల రమేష్,కొండ్రు పురుషోత్తం,కరాడి శ్రీలత అనిల్, మాజీ కౌన్సిలర్‌తో పాటు అర్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ కందాల బల్దేవ్‌రెడ్డి, యూసుఫ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుండదాసు, పాపయ్య గౌడ్ తదితర సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భారత జాతీయ మహిళా సమైక్య 4వ మహాసభ

**మేడ్చల్ జిల్లా ప్రజాజ్యోతి ఆగస్టు 20:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో పీర్జాదిగూడ డివిజన్ 10వ, భగత్ సింగ్ నగర్ కాలనీలో మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మహాసభకు ముఖ్య అతిథులుగా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి లక్ష్మి, అధ్యక్షులు హైమావతి సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇరువురు మాట్లాడుతూ, మహిళల హక్కుల పరిరక్షణకు, మహిళా సాధికారతకు ఐక్యంగా పోరాడాలన్నారు. మేడిపల్లి మండలం భారత జాతీయ మహిళా సమైక్య ఆధ్వర్యంలో 4వ మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో మండలంలోని వివిధ డివిజన్ ల నుంచి, బస్తీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి అవసరమైన అవకాశాలు కల్పించాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న హింస, వివక్ష, వేధింపులను అరికట్టడంతో పాటు మహిళలకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని, స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించాలని, మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలని, మహిళలకు సంబంధించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహాసభ తీర్మానించింది. మహిళలు తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడి, సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాటాలను మరింత బలోపేతం



చేయాలని మహాసభ లో పిలుపునిచ్చినారు. భారత జాతీయ మహిళా సమాఖ్య మేడిపల్లి మండల నూతన కమిటీ కార్యదర్శి:ఆర్.సరిత అధ్యక్షులు:- కె నర్సమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్:-పి ఆండాలు సహాయ కార్యదర్శి:- జి రాజమ్మ కార్యవర్గ సభ్యురాలుగా సిహెచ్ మాధవి, కే ప్రమీల, కే మహాలక్ష్మి, ఎస్ జ్యోతి, కౌన్సిల్ సభ్యులు బుచ్చమ్మ, సుధా, జి కమలమ్మ, జి నర్సమ్మ, జయమ్మ, సుబ్బమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# మొయినాబాద్‌లో అక్రమ నిర్మాణాలను ఆపే విక్రమార్కుడు ఎవరు

అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించే అధికారి ఎక్కడ?

మొయినాబాద్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

అక్రమ కట్టడాలు కనిపిస్తున్నా అధికారులు ఎందుకు మౌనం?

నిబంధనలు ఉల్లంఘిస్తున్నా చర్యలు ఎందుకు లేవు?

అక్రమ నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణ ఏది?

మొయినాబాద్‌లో అక్రమ కట్టడాల జోరు.. అధికారుల నిద్రపోతున్నారా

నిబంధనలు బేఖాతర్.. అక్రమ కట్టడాలకు అడ్డూ అదుపూ లేదా

అక్రమ కట్టడాలకు ఎవరి అండ? జేబీఐటి కళాశాల ఎదురుగా చర్చనీయాంశం

111 జీవో పరిధిలో నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు

**మొయినాబాద్ : ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా జేబీఐటి కళాశాల ఎదురుగా జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయా? అనే విషయాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. 111 జీవో పేరుతో చర్చ మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో 111 జీవోకు సంబంధించిన నిబంధనలపై గతంలోనూ అనేక చర్చలు జరిగాయి. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో వర్తించే భవన నిర్మాణ, భూ వినియోగ, పర్యావరణ నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందని ప్రజలు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉంటే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు? అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగంపై ఉందని ప్రజలు అంటున్నారు. నిర్మాణాలు ప్రారంభమైన వెంటనే అనుమతులు, నిర్మాణ ప్రణాళికలు, స్థల వినియోగ వివరాలను పరిశీలిస్తే సమస్య తీవ్ర రూపం దాల్చదని పేర్కొంటున్నారు. అయితే నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



**నిబంధనలు ఉల్లంఘిస్తున్నా చర్యలు లేవా**

భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు లేకపోతే లేదా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడితే సంబంధిత శాఖలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నిబంధనలు పాటిస్తున్న నిర్మాణదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఉల్లంఘనలు ఉన్న నిర్మాణాలను మాత్రమే గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జేబీఐటి కళాశాల ఎదురుగా చర్చనీయాంశం

జేబీఐటి కళాశాల ఎదురుగా జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణాల విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమా కాదా అనేది అధికారుల తనిఖీలతో తేలాల్సి ఉంది.

**అక్రమ కట్టడాలకు ఎవరి అండ**

అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో వాటికి ఎవరి అండ ఉందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఎవరిపై ఆరోపణలు చేయడానికి ముందు అధికారులు పూర్తిస్థాయి విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది. అక్రమాలకు సహకరించినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పర్యవేక్షణ పెంచాలి**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, సంబంధిత శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేని నిర్మాణాలను గుర్తించడం, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను పరిశీలించడం, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు అధికారికంగా స్పందించి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలు ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. మొయినాబాద్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఇకనైనా కఠిన పర్యవేక్షణ చేపడతారా? టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందిస్తారా? అనేది ప్రజల్లో ఆసక్తికరంగా మారింది,

# చేయూత పింఛన్ పథకానికి కొత్త దరఖాస్తులకు ఆహ్వానం

**ఆగస్టు 31వ తేదీ వరకు అర్హత కలిగిన ప్రతిఒక్కరూ చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి**

**ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మా రెడ్డి**

**రాజేంద్రనగర్, ఆగష్టు 20 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 31వ తేదీ వరకు అర్హత కలిగిన ప్రతిఒక్కరూ చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మా రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల నుంచి కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు అర్హత కలిగిన వారు చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేయూత పింఛన్ పథకానికి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అవినీతి అధికారి ఏఓ శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఏసీబీ దాడులు

**ఆదాయానికి మించిన అక్రమ ఆస్తుల కేసులో దర్యాప్తు**

**రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఓ శ్రీనివాస్‌రెడ్డి నివాసంపై, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో, శ్రీనివాస్‌రెడ్డికి సంబంధించిన నివాసాలతోపాటు, కుటుంబ సభ్యుల ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నగదు, బంగారం తదితర వివరాలను అధికారులు పరిశీలించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. గతంలో మహేశ్వరం మండలంలో



ఎమ్మార్వోగా పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఆదాయానికి అనుగుణంగా కాకుండా అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. సోదాల్లో లభించిన ఆస్తుల పత్రాలు, ఇతర వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. తనిఖీలు పూర్తయిన అనంతరం స్వాధీనం చేసుకున్న పత్రాలు, గుర్తించిన ఆస్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# ఎల్బీనగర్ ఎంఆర్ పిఎస్ ఇంచార్జిగా కొమ్ము రాజశేఖర్ మాదిగ

**అబ్దుల్లాపూర్ మెట్ ఆగస్టు20(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇంచార్జిగా కొమ్ము రాజశేఖర్ మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎంఆర్ పిఎస్ ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఈ నియామకాన్ని బుధవారం ప్రకటించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం ప్రకటన విడుదల చేస్తున్నామని రాగళ్ల ఉపేందర్ మాదిగ



ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎంఆర్ పిఎస్ ఇంచార్జిగా నియమితులైన రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. సుదీర్ఘ కాలంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో పని చేస్తున్న తనకు కీలకమైన ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన మంద కృష్ణ మాదిగకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనాభా ప్రాతిపదికన మాదిగలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాజశేఖర్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా చట్టసభల్లో కూడా మేమెంత ఉన్నామో మాకు అంతా ప్రాతినిధ్యం అన్ని రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విస్తరించడానికి బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలకు ముఖ్యంగా మంద కృష్ణ మాదిగకు కొమ్ము రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో పలు అభివృద్ధి,మౌలిక వసతుల పనులను ప్రారంభించారు. ప్రారంభించిన పనుల్లో ప్రవేశ ద్వారాల సైనేజీలు,జెండా స్థంభం,ఎంట్రన్స్ లాబీ, శానిటేషన్ విభాగం,డిప్యూటీ కమిషనర్ ఛాంబర్ మరియు సమావేశ మందిరం పునరుద్ధరణ



ఉన్నాయి. పారిశుధ్య,నిర్వహణ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా 01 జెసిబి, 05 బాబ్‌క్యాట్స్,04 మినీ రోలర్లు కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అన్ని డిప్యూటీ కమిషనర్లు,సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్,యుబిడి ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు,సిబ్బంది హాజరయ్యారు. కొత్తగా అభివృద్ధి చేసిన సౌకర్యాలను సక్రమంగా నిర్వహించడంతో పాటు, ప్రజలకు మున్సిపల్ సేవలను సమర్థవంతంగా అందించేందుకు పౌర మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కమిషనర్ ఉద్ఘాటించారు.

# అత్యవసర పరిస్థితి నుండి సాధారణ స్థితికి శాంతయ్య ఆరోగ్యం

నీలాద్రి హాస్పటల్ లో అనుభవజ్ఞులైన వైద్య బృందం సేవలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)** సూర్యాపేటకు చెందిన శాంతయ్య అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర పరిస్థితుల్లో హయత్‌నగర్‌లోని నీలాద్రి హాస్పిటల్‌ను ఆశ్రయించగా,ఆస్పత్రి వైద్యులు సకాలంలో స్పందించి మెరుగైన వైద్యం అందించి ఆయన ఆరోగ్య పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు. శాంతయ్య కాలుకు సెల్యులైటిస్ (చర్మం, కణజాలాల్లో తీవ్రమైన ఇన్‌ఫెక్షన్) రావడంతో ఇన్‌ఫెక్షన్ శరీరమంతా వ్యాపించి పరిస్థితి విషమంగా మారిందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.బీపీ కూడా నమోదు కానంతగా పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై హయత్‌నగర్‌లో ఉన్న నీలాద్రి హాస్పిటల్‌ను సంప్రదించగా,వైద్యులు వెంటనే రోగి పరిస్థితిని అంచనా వేసి అత్యవసర వైద్య చికిత్స ప్రారంభించారు.డాక్టర్ రోహిత్‌రెడ్డి,ఎం.డి. (జనరల్ మెడిసిన్), డాక్టర్ శ్రీను నాయక్, జనరల్ సర్జన్ పర్యవేక్షణలో శాంతయ్యకు అవసరమైన వైద్య చికిత్స అందించారు. నిరంతర పర్యవేక్షణ, సకాలంలో తీసుకున్న వైద్య నిర్ణయాలతో ఆయన ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడి సాధారణ స్థితికి చేరిందని నీలాద్రి హాస్పిటల్



చైర్మన్ జితేందర్‌రెడ్డి తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడటంలో సకాలంలో సరైన వైద్య నిర్ణయం, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణ, సమన్వయంతో కూడిన వైద్య బృందం సేవలు ఎంతో కీలకమని ఈ సందర్భంగా వైద్యులు పేర్కొన్నారు.రోగి పరిస్థితిని పూర్తిగా అంచనా వేసి, అవసరమైన చికిత్సను ఆలస్యం చేయకుండా ప్రారంభించడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.రోగి ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చూపే అంకితభావం, బాధ్యత, మానవతా దృక్పథం ఎంతో గొప్పవని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యంగా వ్యవహరిస్తూ రోగికి, కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడం వైద్యుల వృత్తిలో అత్యంత ముఖ్యమైన అంశమని వారు అభినందించారు.నీలాద్రి హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు తక్షణ వైద్య సేవలు అందించడంతో పాటు, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చైర్మన్ జితేందర్‌రెడ్డి తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు సమన్వయంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు.ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తమ ఆస్పత్రిని ఆశ్రయించే రోగులకు పూర్తి భరోసా కల్పించి, వారికి మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా ఇంటికి పంపించడమే నీలాద్రి హాస్పిటల్ ప్రధాన లక్ష్యమని జితేందర్‌రెడ్డి తెలిపారు. వైద్య సేవల్లో నాణ్యత, రోగి భద్రత, సకాలంలో చికిత్సకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# లింగరావుపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** సాంకేతిక విప్లవ పితామహుడు,యువత భవిష్యత్తుకు బాటలు వేసిన మహానేత రాజీవ్ గాంధీ అని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.లింగరావుపల్లి గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...దేశానికి సాంకేతిక విప్లవాన్ని అందించి యువత భవిష్యత్తుకు బాటలు వేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.రాజీవ్ గాంధీ 21వ శతాబ్దపు భారతావనిని కలలు కన్నారని తెలిపారు.కంప్యూటర్,టెలికమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి యువత చేతిలోకి సాంకేతికతను ఇచ్చారని కొనియాడారు.పంచాయతీరాజ్



వ్యవస్థను బలోపేతం చేసి మహిళలకు,యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను గుర్తు చేశారు.ఆయన చూపిన బాటలోనే నేడు డిజిటల్ ఇండియా సాధ్యమైంది అని కొనియాడారు.నేడు ప్రతి చేతిలో సెల్ ఫోన్,ప్రతి ఇంట్లో కంప్యూటర్ ఉండటానికి రాజీవ్ గాంధే కారణమని గుర్తు చేశారు.రాజీవ్ గాంధీ ఆశయాలైన పేదల సంక్షేమం,యువత అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి



డి.రఘురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ జోగు రమేష్,మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిడ్,రేణు రెడ్డి,ఆవంచ నర్సింహారెడ్డి,జగ్గారెడ్డి,వెంకట్ రెడ్డి,జుట్టు తిరుపతి ముదిరాజ్,పబ్బతి వెంకటయ్య,ఎండి. ఆరిఫ్,రాఘవేందర్ గౌడ్,రాజేందర్ నాయక్,శ్రీను,రాములు,ఆంజనేయులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు

దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ బీజం వేశారు

మండల అధ్యక్షులు బొల్లిగిద్ద సత్యనారాయణ, మున్సిపాలిటీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో

**మొయినాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లిగిద్ద సత్యనారాయణ, మొయినాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్ విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ చౌరస్తా వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మండల కాంగ్రెస్ గౌరవ మాజీ అధ్యక్షులు తమ్మిలి మానెయ్య పాల్గొని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ విప్లవానికి రాజీవ్ గాంధీ బీజం వేశారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చేయడానికి ఆయన అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు.

సాంకేతిక రంగానికి ప్రోత్సాహం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధికి రాజీవ్ గాంధీ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని నాయకులు అన్నారు. టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ ఉత్పత్తులు తదితర రంగాలను ప్రోత్సహించేందుకు పలు సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే దేశంలో సాంకేతిక రంగం అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడిందని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం

దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లే ప్రయత్నంలో రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని నాయకులు కొనియాడారు. భారతదేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంజర్ల బాస్కర్, రామ్ రెడ్డి, అశోక్ యాదవ్, జంగయ్య, కృష్ణారెడ్డి, సామ జగన్ రెడ్డి, అనంత రెడ్డి, మాణిక్యం, నిరంజన్ గౌడ్, శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, రాఘవ రెడ్డి, గౌతమ్ రెడ్డి, సద్గుణ చారి,



గణేష్ గౌడ్, జయరాం రెడ్డి, కేబుల్ రాజు, గన్నేపాగ నర్సింగ్ రావు, సర్పంచ్ అజయ్ రెడ్డి, మీనాజుద్దీన్, బిక్షపతి ముదిరాజు, హనుమంతు యాదవ్, మహా ఆనందం గౌడ్, మల్లేష్ గౌడ్, బిక్షపతి, ఏ. మల్లేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రాములు, శ్రీపాల్ రెడ్డి, శ్రీశైలం, వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు దయానంద గౌడ్, బాకారం చంద్రశేఖర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# పాఠశాల బంద్ కు సహకరించండి

**కత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజాజ్యోతి )** నల్గొండ జిల్లాలో ని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ సోదరి రూపారెడ్డి హత్యను ట్రస్మా ఖండిస్తున్నది. ఇందుకు నిరసనగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల బంద్ పాటిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి లు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాఠశాలలను ముసివేసి మద్దతు తెలపాలని కోరారు. ఇలాంటి అమానవీయ సంఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆశించాలన్నారు. సభ్య సమాజం సిగ్గు పడే ఇలాంటి సంఘటనలు జరుగకుండా అందరూ సమిష్టి బాధ్యత స్వీకరించవలసిందేనాన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లలు మాదక ద్రవ్యాలకు లోను కాకుండా, ఇతర విషయాల్లో ప్రవర్తనా బాధ్యత పాఠశాలపై నెట్టి వేయకుండా తామే బాధ్యత వహించాలి వారు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో అవగాహన కల్గించగల్గుతాం కానీ తల్లిదండ్రులు కూడా అఅంతే బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకలోలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.




# బోనాల సందర్భంగా జర్నలిస్టులకు ఘన సన్మానం



**ఉప్పల్,ఆగష్టు20,ప్రజాజ్యోతి:** ఉప్పల్ శ్రీ మహంకాళి దేవస్థానం చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం,బోనాల పండుగను పురస్కరించుకుని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ మిత్రులకు ఉప్పల్ శ్రీ మహంకాళి దేవస్థానం చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. జర్నలిస్టులకు శాలువాలు కప్పి సత్కరించి, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెల్కల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు, సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా చేస్తున్న కృషి అభినందనీయ మని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇడపాక సురేష్, బోడ ప్రవీణ్, కదుకూరి ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యాకూబ్ పాషా, నెమ్మది వెంకన్న, దేవాతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బోడం పహాడ్ గ్రామంలో పత్తి రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారి విజయచంద్ర

**షాబాద్ ఆగస్టు 20 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర ఆధ్వర్యంలో మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎకరాకు అవసరమైన పలు రకాల ఎరువులు,



ఇతర ఇన్‌పుట్స్‌ను ఉచితంగా అందజేశారు. అనంతరం గ్రామంలోని పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. పత్తిలో అధిక దిగుబడితో పాటు నాణ్యమైన ఉత్పత్తి సాధించేందుకు సమతుల్య ఎరువుల వినియోగం, సూక్ష్మ పోషకాల నిర్వహణ, తెగుళ్లు, పురుగుల సమగ్ర యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నేలలో తేమను సంరక్షించుకోవాలని విజయచంద్ర సూచించారు. అవసరమైన సమయంలో మాత్రమే నీటి యాజమాన్యం చేపట్టాలని, సూక్ష్మ పోషకాల పిచికారీతో పాటు పత్తిని ఆశించే పురుగుల నివారణకు దశలవారీగా తగిన మందులను పిచికారీ చేయాలని తెలిపారు. పచ్చదోమ, పేనుబంక, పిండి నల్లి వంటి పురుగులను సమగ్ర యాజమాన్య పద్ధతులతో నియంత్రించవచ్చని వివరించారు.

పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు వినియోగించాలని అధికారులు సూచించారు. పంట పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనికతో పాటు రైతులు రాజు, రఘునాథరెడ్డి, వెంకయ్య, రాఘవేందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న బీఎల్‌ఓ ల రెమ్యునరేషన్‌ను తక్షణమే విడుదల చేయాలి

మేడ్చల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షురాలు సునీత



**శామీర్ పేట్, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి)** గత మూడేళ్లుగా ఓటర్ల జాబితా సవరణ, ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల పరిశీలన, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు బాధ్యతలను బీఎల్‌ఓ లు ఎంతో బాధ్యతాయుతంగా, సమయానికి పూర్తి చేశారని, వారికీ రావాల్సిన రెమ్యూనరేషన్ ను తక్షణమే విడుదల చేయాలనీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ అధ్యక్షురాలు సునీత డిమాండ్ చేశారు. గురువారం బీఎల్‌ఓ లకు అందాల్సిన రెమ్యూనరేషన్ ను తక్షణమే చెల్లించాలని మూడుచింతలపల్లి మండలం ఎమ్మార్వో మహ్మద్ ఇద్రిస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి రావాల్సిన రెమ్యునరేషన్ బకాయిలు ఇప్పటికీ జమ కాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారి తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న బకాయిల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిధులను త్వరగా విడుదల చేయాలని కోరారు. బకాయి మొత్తాన్ని నేరుగా బి.ఎల్.ఓల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని మరియు ఈ చెల్లింపులు ఎప్పుడు పూర్తి చేస్తారో స్పష్టమైన సమాచారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, సంధ్యారాణి అనిత పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# నాగరకుంట గ్రామ పంచాయతీలో ఘనంగా "హర్ ఘర్ జల్" కార్యక్రమం

### జలమహోత్సవం--జల్ అర్బన్ దివస్

### నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.



**షాబాద్ ఆగస్టు 20 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండలం నాగర్‌కుంట గ్రామ పంచాయతీ పరిధిలో "జల మహోత్సవం--జల్ అర్బన్ దివస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నీటి సంరక్షణ, సురక్షిత తాగునీటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హారిక, అసిస్టెంట్ ఇంజనీర్ మానస, గ్రామ సర్పంచ్ పాలమకుల మల్లయ్య, ఉపసర్పంచ్ బుగ్గ రాములు, వార్డు సభ్యులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నీటి వనరుల ప్రాధాన్యత, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం, భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజలకు వివరించారు. ఇంటి వద్ద నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని,తాగునీటిని పరిశుభ్రంగా నిల్వ చేసుకోవాలని అధికారులు సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ నిర్మాణాలను ప్రోత్సహించాలని తెలిపారు.మహిళలు బిందెలు మోసుకుంటూ నీటి కోసం పడిన ఇబ్బందులు ఇప్పుడు పూర్తిగా తొలగిపోయాయని, ప్రస్తుతం ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు అందుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామాల్లో నీటి వనరుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం, నీటి కలుషితాన్ని నివారించడం, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవచ్చని అధికారులు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చేయాలంటే ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొని జల సంరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. "నీటిని కాపాడితేనే భవిష్యత్తును కాపాడగలం" అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రెడ్‌మీ నోట్ 17 5జీ' ఫోన్ లాంచ్ చేసిన సినీనటి హెబ్బా పటేల్




**అమీర్ పేట్,ఆగస్టు20(ప్రజాజ్యోతి) :** షావోమీ సబ్‌బ్రాండ్ రెడ్‌మీ గురువారం భారత్‌లో 'నోట్ 17 5జీ' స్మార్ట్‌ఫోన్‌ను అధికారికంగా అమీర్ పేట్ లోని సత్యా ఏజెన్సీస్ వాల్యూ జోన్ లో సినీనటి హెబ్బా పటేల్ విడుదల చేశారు. ఈ సిరీస్‌లో దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశించిన తొలి ఫోన్ ఇదే కావడం విశేషం. 8,000 ఎంఏహెచ్ భారీ బ్యాటరీ, 120 హెచ్ జెడ్ అమోలెడ్ డిస్‌ప్లే, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 4 ప్రాసెసర్ వంటి బలమైన ఫీచర్లతో తీసుకొచ్చిన ఈ స్మార్ట్‌ఫోన్ ప్రారంభ ధరను కంపెనీ రూ.27,999గా నిర్ణయించింది. షావోమీ నిర్వహకులు సుదీప్ నల్లచెరువు మరియు శ్రీనివాస్ నల్లచెరువు మాట్లాడుతూ ఈ ఫోన్ రెండు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. 6జిబి ర్యాం, 128జిబి స్టోరేజ్ వేరియంట్ ధర రూ.27,999 కాగా, 8జిబి ర్యాం 128జిబి స్టోరేజ్ మోడల్ ధర రూ.30,999గా ఉంది. ప్రారంభ ఆఫర్ కింద ఎస్‌బీఐ, యాక్సిస్, కొటక్ క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసే వారికి రూ.3,000 తక్షణ డిస్కౌంట్ లభిస్తుందని అన్నారు. రెడ్‌మీ నోట్ 17 5జీలో 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ట్రూకలర్ అమోలెడ్ డిస్‌ప్లేను అందించారు. ఇది 120హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్, 1,800 నిట్స్ గరిష్ఠ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 16 ఆధారిత హైపర్ ఓఎస్ 3 పై పనిచేస్తుంది. వినియోగదారుల కోసం కంపెనీ నాలుగేళ్ల ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్లు, ఆరేళ్ల సెక్యూరిటీ అప్‌డేట్లను అందిస్తామని స్పష్టం చేసిందన్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 4 చిప్‌సెట్‌తో శక్తివంతమైన పెర్ఫార్మెన్స్‌ను అందిస్తుంది. ఇందులో గరిష్ఠంగా 8+దీ ర్యాం, 256జిబి స్టోరేజ్ అందుబాటులో ఉండగా, మైక్రో ఎస్‌డీ కార్డ్ సహాయంతో మెమరీని 2టిబి వరకు విస్తరించుకునే వెసులుబాటు కల్పించారు. దుమ్ము, నీటి నుంచి రక్షణ కోసం ఐపి65 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్, హీటింగ్ తగ్గించేందుకు మెరుగైన కూలింగ్ సిస్టమ్‌ను పొందుపరిచారన్నారు.

# సెప్టెంబర్ 9న వరంగల్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

### తలకొండపల్లిలో ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ,ఎంఎస్ఎఫ్ నూతన కమిటీల ఎన్నిక

**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** ఈ దేశంలోని దుర్మార్గమైన కులవ్యవస్థను రద్దు చేసి,అసమానతలు లేని సమసమాజాన్ని నిర్మించాలని ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ,ఎంఎస్ఎఫ్ మరియు అనుబంధ విభాగాల నూతన మండల కమిటీల ఎన్నిక సమావేశం ఎంఆర్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాగల్ల ఉపేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ....ఎంఆర్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి చదువుకున్న యువతతో నిర్మించాలని,పీడిత వర్గాల విముక్తి సైన్యంగా మార్చాలని పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే ఎంఎస్పీ,ఎంఆర్పీఎస్ మండల కమిటీల జాతీయ మహాసభకు అన్ని మండల కమిటీలు తరలిరావాలని కోరారు.అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





**తలకొండపల్లి ఎంఆర్పీఎస్ మండల కమిటీ:**
ఎమ్మార్పీఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు పోతుగంటి శ్రీకాంత్ మాదిగ,అధికార ప్రతినిధిగా మంద అనిల్ మాదిగ,ప్రధాన కార్యదర్శులు మీసాల మహేష్ మాదిగ,చౌటి మహేష్ మాదిగ,ఉపాధ్యక్షులు కాలే శ్యాంసుందర్ మాదిగ,దరువుల గోపాల్ మాదిగ,కోశాధికారి శివగల జగపతి మాదిగ,కార్యదర్శులు కాలే శివ మాదిగ,వల్లింపుల కుమార్ మాదిగ,సహాయ కార్యదర్శులు ఏదుల అనిల్ మాదిగ,పోతుగంటి శివరాజ్ మాదిగ,తుడుం సుల్తాన్ మాదిగ,సామాజిక మాధ్యమాల ప్రతినిధి పెరుమండ్ల శ్రీకాంత్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**తలకొండపల్లి ఎంఎస్పీ మండల కమిటీ:**
తలకొండపల్లి మండలం ఎం ఎస్ పి అధ్యక్షులుగా రామచంద్రయ్య,అధికార ప్రతినిధిగా మీసాల బాలస్వామి,ప్రధాన కార్యదర్శి దరువుల నరేష్,ఉపాధ్యక్షులు దరువుల సంతోష్,కార్యదర్శులు మంద బాలస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఎంఎస్ఎఫ్ మండల కమిటీ:**
తలకొండపల్లి మండలం నూతన ఎంఎస్ఎఫ్ అధ్యక్షులుగా పెరుమండ్ల ఆదర్శ్,అధికార ప్రతినిధి పోతుగంటి ఉపేందర్,ప్రధాన కార్యదర్శులు కావలి సురేష్,చవిటి కిరణ్ ఉపాధ్యక్షులు మీసాల శివ,మంద శశి,కార్యదర్శులు మంద శివ,కొప్పు శివ,ప్రచార కార్యదర్శి పెరుమండ్ల సందీప్ తను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ,ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనాల నరసింహా మాదిగ,తుడుం శ్రీనివాస్,పోలే కిరణ్, శరత్, సంజీవ,దరువుల రాజు,పోతుగంటి కుమార్,తోటపల్లి జంగయ్య, పెరుమల నరసింహ,కాకి రాము,కాకి శ్రీశైలం,దరువుల రజనీకాంత్, కొప్పు యాదయ్య, మీసాల రాములు, మీసాల ఆంజనేయులు ,పోతుగంటి ఉదయ్ కిరణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటా రెడ్డి

**షాబాద్ ఆగస్టు 20 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి ఆధ్వర్యంలో గురువారం భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ గారు చేసిన కృషిని, యువతకు,పంచాయతీరాజ్ కు,కంప్యూటర్ విప్లవానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.సద్భావన దివస్ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రేమ, ఐక్యత, సోదరభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు షాబాద్ సర్పంచ్ అశోక్ గారు, మాజీ యూత్ ప్రెసిడెంట్ తమ్మలి రమేష్, గౌతమ్,రవీందర్ రెడ్డి,శ్రీను, తొంటా కృష్ణయ్య, రామస్వామి,మల్లేష్, చాకలి చంద్రయ్య,జంగయ్య, నవీన్,ధర్మ,సోషల్ మీడియా అధ్యక్షులు సమీర్,హరివర్ధన్,ఆకాష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దూలపల్లి ఫారెస్ట్ అకాడమీ వద్ద చెత్తకుప్పలు.. దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు



**కొంపల్లి ఆగస్టు 20 ప్రజా జ్యోతి :-** దూలపల్లి ఫారెస్ట్ అకాడమీ సమీపంలో చెత్త పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో అటుగా వెళ్లే ప్రజలు, స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి, క్రమం తప్పకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి మరువలేనిది...

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి....



**శంకర్ పల్లి: ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ):** ఆధునిక భారత నిర్మాణంలో మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ చేసిన కృషి మరువలేనిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ 82 వ జయంతి సందర్భంగా మండలంలోని పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ హయాంలోని సాంకేతిక రంగంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేకూర్త గోపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడుపతి చంద్రమౌళి, మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి, సర్పంచులు సురేందర్ గౌడ్, చిట్టెపు శేఖర్, రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఆనందరావు, గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భానూరు వెంకటరామిరెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, పార్శి బాలకృష్ణ, బద్దం కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, కాంతి రెడ్డి, బండ నరసింహ, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి,కృష్ణమూర్తి,గంట్ర సత్యం, మన్నె వెంకటేష్ ముదిరాజ్ వెంకట్ రెడ్డి, పెంటయ్య, శ్రీకాంత్ ముదిరాజ్, అభినందన్ రెడ్డి, శంకర్పల్లి మైనార్టీ అధ్యక్షుడు మమ్మూద్ హుస్సేన్ మహమూద్ హుస్సేన్,ఏఎంసీ డైరెక్టర్స్ మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# దామర్లపల్లిలో ఘనంగా హర్ ఘర్ జల్ కార్యక్రమం



**గ్రామ సర్పంచ్ చైతన్య కృష్ణారెడ్డి షాబాద్, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** షాబాద్ మండలంలోని దామర్లపల్లి గ్రామంలో "హర్ ఘర్ జల్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చైతన్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలని సూచిస్తూ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్లు అందించి, స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడమే "హర్ ఘర్ జల్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని సర్పంచ్ చైతన్య కృష్ణారెడ్డి తెలిపారు.
నీరు విలువైన సహజ వనరని, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని ఆయన కోరారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్ల ద్వారా సురక్షిత తాగునీరు అందించేందుకు గ్రామంలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దయాకర్ చారి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాగు కోసం ఇచ్చిన పొలం అక్రమ పట్టా.. బొజ్జమ్మ కన్నీరు



తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలని వెల్జాల్ గ్రామంలో భూ బాధితురాలు ఆయిల్ బొజ్జమ్మ దీక్ష గురువారం 14వ రోజుకు చేరుకుంది.తమ వారసుల భవిష్యత్తు కోసం శేఖర్ గౌడ్,రవి గౌడ్‌లకు సాగు కోసం ఇచ్చిన పొలాన్ని కొందరు అక్రమంగా పట్టా చేయించుకున్నారని బొజ్జమ్మ ఆరోపించారు.భూమిని తిరిగి ఇప్పించాలని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు.14వ రోజు దీక్షకు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మద్దతు తెలిపారు.గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ అక్రమ పట్టాలను రద్దు చేసి బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ భూ వ్యవహారంపై ఉన్నత అధికారులు విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్,బొమ్మ శంకరయ్య,యాదయ్య గౌడ్,కిరణ్ గౌడ్,అభిలాష్ గౌడ్,మైసయ్య, వెంకటయ్య, నరసింహ, శ్రీను, రవి, వెంకటయ్య తదితరులున్నారు.

# కోరింతకుంట గ్రామాన్ని సందర్శించిన కేంద్ర పట్టు బోర్డు అధికారులు

**రాబోయే 5 ఏళ్లలో 1500 పట్టుపురుగుల షెడ్లు నిర్మించాలని లక్ష్యం**
**దేశ స్థాయి మోడల్ గా నిలిచిన కోరింతకుంట సెరికల్చర్**
**ఉన్నత చదువులు వదిలి "వ్యవసాయం" యువ రైతులకు అధికారుల ప్రశంసలు**





**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** కేంద్ర పట్టు బోర్డు,బెంగళూరు సభ్య కార్యదర్శి శివకుమార్ ఐఎఫ్ఎస్ మరియు కేంద్ర పట్టు పరిశోధన,శిక్షణ సంస్థ మైసూర్ సంచాలకులు డా. దీపలు గురువారం తలకొండపల్లి మండలంలోని కోరింతకుంట గ్రామాన్ని సందర్శించారు.కోరింతకుంట తండాలోని శక్రు నాయక్ పట్టుపురుగు వనరుల కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం కోరింతకుంట తండా,బలుసులపల్లి,దాస్య తండా,ఆర్లకుంట తండా గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న మల్బరీ తోటలు,పట్టుపురుగుల షెడ్లను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పట్టు పరిశ్రమ అధ్యక్షులు శక్రు నాయక్,డా.హేమ్లాల్ మరియు గ్రామ రైతులు పట్టుపురుగుల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలను అధికారులకు వివరించారు.గ్రామ అభివృద్ధికి రైతులు ఐక్యంగా చేసిన కృషి,చుట్టుపక్కల గ్రామాలకు ఈ పథకాన్ని విస్తరించడం వల్ల తలకొండపల్లి మండలానికి దేశస్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు.పొలం పర్యటన అనంతరం అధికారులు మాట్లాడుతూ తలకొండపల్లి లాంటి పట్టుపురుగు నమూనా ఇతర జిల్లాల్లో కూడా అమలు కావాలని ఆకాంక్షించారు.రాబోయే 5 సంవత్సరాలలో ఈ ప్రాంతంలో కనీసం 1000 నుంచి 1500 పట్టుపురుగుల షెడ్లు నిర్మించేలా ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు."రైతు అభివృద్ధే దేశ అభివృద్ధి" అని పేర్కొన్నారు.కేంద్ర పట్టు బోర్డు,బెంగళూరు సభ్య కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ తలకొండపల్లి మండలానికి పట్టు విప్పే కేంద్రం,నూలు తీసే యూనిట్,సౌర విద్యుత్ పరికరాలను కేటాయిస్తామని ప్రకటించారు.ఉన్నత విద్యలు చదివిన యువకులు కూడా మల్బరీ సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారని,ఇక్కడి రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధ్యక్షులు శక్రు నాయక్ మాట్లాడుతూ...తలకొండపల్లి మండలం దేశ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇక్కడి రైతు కుటుంబాలు ఆర్థికంగా బలపడి,యువత గర్వంగా వ్యవసాయం చేసి ప్రతి నెల లక్షల ఆదాయం సంపాదిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.డి. లత,డా.తిరుపమ్ రెడ్డి,శాస్త్రవేత్త, డా. మధు కుమార్,సహాయ కార్యదర్శి ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ జిల్లా పట్టు అభివృద్ధి అధికారి సురేష్,సహాయ సంచాలకులు మైపాల్, శాస్త్రవేత్తలు భువన,సామ్యూల్ నాయక్,డా.రాఘవేంద్ర,డా. హేమ్లాల్, సర్పంచ్ సరోజ రవీందర్ నాయక్,రాజు,శంకర్,రమేష్,చరణ్,శేఖర్ రెడ్డి,మల్లేష్,నరసింహ,దేవేందర్, గోరియ తదితరులున్నారు.

# ప్రిన్సిపాల్ పై దాడిని ఖండించిన టిఎస్ఎస్ఓ

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిఎస్ఎస్ఓ డిమాండ్**
**విద్యావ్యవస్థలో మానవత విలువలను పెంపొందించాలి**
**టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్**

**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** నల్గొండలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డిపై విద్యార్థులు దాడి చేసిన దారుణ ఘటనను తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ తీవ్రంగా ఖండించింది.విద్యార్థులను తీర్చిద్దాల్సిన విద్యాసంస్థల్లోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీ నివాస్ గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత విద్యా విధానంలో చదువు,మార్కులు,ర్యాంకులకే ప్రాధాన్యత ఇస్తున్నామని, మానవతా విలువలు,సంస్కారం,క్రమశిక్షణ,గురువుల పట్ల గౌరవం వంటి విలువలను బోధించడంలో లోపాలు ఉన్నాయని ఆయన అన్నారు.పాఠశాల స్థాయి నుంచే ప్రతి విద్యార్థికి చదువుతో పాటు మానవ విలువలు,మంచి ప్రవర్తన,బాధ్యత,గురువులను గౌరవించడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు."మంచి మార్కులు సాధించడం మాత్రమే విద్య కాదని.. మంచి మనిషిగా ఎదగడమే అసలైన విద్య" అని స్పష్టం చేశారు.ప్రిన్సిపాల్ రూపా రెడ్డిపై దాడికి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల్లో నైతిక విలువలు, మానవతా



విలువలు,క్రమశిక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీ నివాస్ డిమాండ్ చేశారు.

# శ్రీరమణ సోసైటిలో అవకతవకలకు తావులేదు.

**తనపై జరుగుతున్న కుట్రలపై న్యాయపరంగా ఎదుర్కొంటా..**
**మేడిపల్లి కేసుపై శ్రీరమణ సొసైటీ మాజీ అధ్యక్షుడు మాల్లారెడ్డి వివరణ.**

**మేడిపల్లి(ప్రజా జ్యోతి) :** శ్రీరమణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ప్లాట్ల కేటాయింపులు, భూముల రక్షణపై సొసైటీ మాజీ అధ్యక్షుడు కారెడ్ల మాల్లారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసుపై ఆయన తీవ్ర వివరణ ఇచ్చారు.1980వ దశకంలో శ్రీరమణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటైంది. అప్పట్లో సాలార్జంగ్ కంచెలోని 360 ఎకరాల స్థలానికి ఒప్పందం చేసుకుని ప్లాట్లుగా విభజించారు. 1983 నాటికి దాదాపు 90 ఎకరాల ప్లాట్లకు సభ్యులు చెల్లింపులు పూర్తి చేశారు. అయితే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్ణయాల వల్ల సొసైటీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీనిని అవకాశంగా తీసుకుని స్థానిక ల్యాండ్‌లార్డ్స్ సొసైటీకి రావాల్సిన 90 ఎకరాల స్థలాన్ని కాదని, మిగిలిన స్థలాన్ని వేరే కాలనీలకు (సాయిప్రియ, సాయి ఐశ్వర్య కాలనీలు) విక్రయించారు.సభ్యుల రక్షణ కోసం చర్యలు: చెల్లాచెదురైన సొసైటీ సభ్యులను ఏకం చేసి, నాటి పోలీసు ఉన్నతాధికారులను కలిసి 90 ఎకరాల స్థలాన్ని కాపాడటానికి సొసైటీ కృషి చేసింది. సభ్యులందరికీ లేఖలు పంపి, పేపర్ ప్రకటనలు ఇచ్చి వారి ప్లాట్లను కాపాడుకోవాలని సూచించడంతో చాలా మంది సరిహద్దు కాంపౌండ్ వాల్స్, గదులు నిర్మించుకున్నారు.ఇటీవల ప్లాట్ నంబర్లు 172, 173 లపై డబుల్ రిజిస్ట్రేషన్ చేశానంటూ తనపై తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన స్పష్టం చేశారు.గతంలో సర్పంచ్‌గా పనిచేసిన రఘుపతి గౌడ్ అనే వ్యక్తి ఈ ప్లాట్లను సొసైటీ ద్వారా కేటాయించుకుని, కొన్నేళ్ల తర్వాత వేరే వారికి విక్రయించారని



తెలిపారు. ఆ తర్వాత జరిగిన ప్లాట్ల కొనుగోళ్లు, అమ్మకాలతో (కళాధర్ వంటి వ్యక్తులతో) సొసైటీకి కానీ, తనకు కానీ ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ప్రతి విషయం సొసైటీ రూల్స్, ఉమ్మడి నిర్ణయాలు, తీర్మానాల ప్రకారం జరిగినదని స్పష్టం చేశారు. గతంలో కాని ఎప్పుడు సొసైటీలో ఏలాంటి అవకతవకలు తావివ్వలేదని వెల్లడించారు.
?నిజానిజాలు, పాత రికార్డులను సమగ్రంగా పరిశీలించి తమకు తగిన న్యాయం చేయాలని, అబద్ధపు ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవద్దని ఆయన పోలీసులను, అధికారులను కోరారు.

# కబ్జా చేయలేదు....జీపీఏ హోల్డర్ వద్దే కొనుగోలు చేశాం..

**కాలనీ అసోసియేషన్‌కు గ్రామ పెద్దల సమక్షంలో ఖితపూర్వకంగా ఇచ్చాం..**
**కానీ మమ్ములను మానసికంగా వేధిస్తున్నారు**
**మా కుటుంబానికి ఏదైనా జరిగితే నలుగురు వ్యక్తులదే బాధ్యత**
**తిరుమల మేడోస్ కాలనీవాసులు మేడిశెట్టి వెంకట్, శ్రీనివాస్ గుప్తా**

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** తాము జీపీఏ హోల్డర్ వద్ద చట్టబద్ధంగా స్థలం కొనుగోలు చేశామని, ఎలాంటి కబ్జాకు పాల్పడలేదని మేడిశెట్టి వెంకట్, శ్రీనివాస్ గుప్తా తెలిపారు. తిరుమల మెడోస్ కాలనీలోని స్థల వివాదంపై వారు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము స్థలాన్ని జీపీఏ హోల్డర్ వద్ద కొనుగోలు చేశామని, తమకు ఎలాంటి అక్రమ కబ్జాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై కాలనీవాసులతో నెలకొన్న వివాదానికి పరిష్కారం కోసం గ్రామ పెద్దల సమక్షంలో కాలనీ అసోసియేషన్‌కు ఈ నెల 6న లిఖితపూర్వకంగా హామీ ఇచ్చామని తెలిపారు.తమకు సంబంధం లేని మిగతా ప్లాట్లలో కూడా మాకు సంబంధం ఉందని కొందరు కాలనీవాసులు వెంకటస్వామి,కృష్ణమూర్తి,శ్రీనివాస్, తమను మానసికంగా వేధిస్తున్నారని



ఆరోపించారు.తమకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతూ తమ కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు.మేము చట్టబద్ధంగా కొనుగోలు చేశాం.కబ్జా చేయలేదు. సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పెద్దల సమక్షంలో 300 గజాల స్థలాన్ని కాలనీ అసోసియేషన్‌కు ఇచ్చేందుకు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చామని తెలిపారు. అయినా మాపై ఆరోపణలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు.తమ కుటుంబానికి ఏదైనా జరిగితే నలుగురు వ్యక్తులదే బాధ్యత అని వారు ఆరోపించారు.కాలనిలో ఎన్నో లేఅవుట్లు ఉన్నాయని ఏది నిజమైన లేఅవుటు అని సర్కిల్ అధికారులు విచారణ జరపి తెల్చాలన్నారు.

# వెల్జాల్లో యాసిడ్ తాగి వివాహిత ఆత్మహత్య

**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** కడుపునొప్పి భరించలేక తలకొండపల్లి మండలంలోని వెల్జల్ గ్రామానికి చెందిన వివాహిత మనీషా(21) యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది.చికిత్స పొందుతూ గురువారం మనీషా(2) మరణించింది.తలకొండపల్లి సిఐ జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మనీషాకు వెల్జల్ కు చెందిన కూన మణికంఠతో 18 నెలల క్రితం వివాహమైందని,7 నెలల బాబు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.బుధవారం మనిషా ఇంట్లో యాసిడ్ తాగగా,ఆసుపత్రికి తరలించారు.మృతురాలి తల్లి కల్మీచర్ల కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతి పత్రం

**కేతిరెడ్డిపల్లి చాకలిగూడ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**
**చాకలిగూడ వార్డు సభ్యులు కడియాల ప్రవీణ్**



**మొయినాబాద్ : ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** కేతిరెడ్డిపల్లి గ్రామ అనుబంధ గ్రామమైన చాకలిగూడకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ చాకలిగూడ వార్డు సభ్యులు కడియాల ప్రవీణ్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారి అధ్వానంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారి రాకపోకలకు అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు కడియాల ప్రవీణ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల ప్రధాన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే చాకలిగూడ ప్రజల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలించి, రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# రూ. లక్ష విలువ ఢిల్లీ మద్యం పట్టివేత

**-41 ఢిల్లీ మద్యం మద్యం బాటిళ్ల స్వాధీనం.**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** ఢిల్లీలో ఖరీదైన మద్యం బాటిళ్లను తక్కువ ధరలకు తీసుక వచ్చిన హైదరాబాద్ అవసరమున్న వారికి డోర్ డెలీవరీ చేస్తున్న వ్యక్తిని హైదరాబాద్ ఎన్‌ఫోర్‌మెంట్ టీమ్ ట్రేనీ ఏఈఎస్ చిరంజీవి,సీఐ చంద్రశేఖర్ గౌడ్ సిబ్బంది పట్టుకున్నారు.కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన సి.హెచ్. మహేష్ కుమార్(34) అనే వ్యక్తి వారానికి ఒకమారు ఢిల్లీకి రైల్లి నాలుగు పెట్టల మద్యాన్ని తీసుకొని వచ్చి హైదరాబాద్‌లో అమ్మకాలు జరుపుతూ మద్యం బాటిల్‌పై రూ.600 అధికంగా తీసుకుంటు అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నాడు.ఈ సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఏఈఎస్,సీఐ,ఎస్సై శ్రీనివాస్,అల్జల్,శశిధర్, శంకర్,జంగయ్యలు కలిసి ఫిడ్‌డోజ్ హోటల్, ప్రేమ్‌నగర్ ఎర్రగడ్డ ప్రాంతంలో పట్టుకున్నారు. నిందితుడి వద్ద 41 మద్యం బాటిళ్లను,ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న మద్యం బాటిల్లలో జానీవాకర్ తోపాటు ఇతర బాటిళ్లు పట్టుకున్న మద్యం విలువ రూ.లక్ష మేరకు ఉంటుందని అంచనా వేశారు. నిందితుడిని మద్యాన్ని బంజరాహీల్స్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు శిక్షణ

**సంఘాల బలోపేతం,ఆర్థిక స్వావలంబనపై అవగాహన**



**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామ వ్యవస్థాపక సంఘం పరిధిలో గురువారం స్వయం సహాయక సంఘాల సభ్యులకు మరియు సీనియర్ సమాజ సాధికారత వనరుల వ్యక్తులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం మరియు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిక్షణకు సహాయ ప్రాజెక్టు అధికారి,గ్రామ సర్పంచ్, సంఘ సమన్వయకర్త,గ్రామ సంఘ అభివృద్ధి అధికారి మరియు గ్రామ వ్యవస్థాపక సంఘం స్థాయి నాయకులు హాజరై సంఘాల బలోపేతంపై దిశానిర్దేశం చేశారు.శిక్షణలో భాగంగా సంఘాల పనితీరు,పొదుపు రుణాల నిర్వహణ,బ్యాంకు అనుసంధానం,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సభ్యులకు అవగాహన కల్పించారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని,ప్రతి సంఘం క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి పారదర్శకంగా పనిచేయాలని అధికారులు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు స్వయం సహాయక సంఘాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ,సహాయ ప్రాజెక్టు అధికారి రామస్వామి,గ్రామ వ్యవస్థాపక సంఘం అధ్యక్షురాలు ఈ.లావణ్య,సంఘ సమన్వయకర్త దీప,సీనియర్ సమాజ సాధికారత వనరుల వ్యక్తులు గుజ్జుల జ్యోతి మరియు ఎత్తేపు లక్ష్మి,బహుళ ప్రయోజన సేవల ఆపరేటర్ బి.స్వాతి తదితరులున్నారు.

# ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఫర్నిచర్ పంపిణి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బలోపేతమే ఉన్నతి శిక్ష ఫౌండేషన్ లక్ష్యం

ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని కోరింతకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం పాఠశాలకు టేబుళ్లు,కుర్చీలు,గ్రీన్ బోర్డు తదితర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాలా సహాయం చేస్తామని తెలిపారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులని,నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యమని అన్నారు.ఉన్నతి మరియు శిక్ష ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు కుర్చీలు,టేబుళ్లు,గ్రీన్ బోర్డు అందించినందుకు గ్రామ సర్పంచ్ మూడవత్ సరోజ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు బాలునాయక్,పంచాయతీ కార్యదర్శి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బండి రఘుపతి,సభ్యులు వంకురి శ్రీరామ్,ఇంజమూరి యాదగిరి,రమేష్ నాయక్, గ్రామ ప్రజలు,యువకులు తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో గల మార్లగడ్డ తండాకు చెందిన జెర్పులావత్ కిషన్ నాయక్ తల్లి ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవతా దృక్పథంతో ఆదుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తన వంతుగా రూ. 4వేల రూపాయలు,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రూ.4 వేల రూపాయలు చొప్పున మొత్తం 8 వేల రూపాయలను దహన సంస్కారాల నిమిత్తం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఆమ్రనాయక్, పబ్బతి వెంకటయ్య, సాకలి ఆంజనేయులు, మాజీ వార్డు మెంబర్ సోప్పరి శ్రీనివాసులు, సోషల్ మీడియా ఇన్చార్జ్ సోప్పరి శేఖర్, గొర్రె కృష్ణయ్య, ఢిల్లీ కాజా, మహేష్, గుంత లక్ష్మీనారాయణ, బైరపాక రవిశంకర్, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీ టెక్నాలజీతో చౌధర్ పల్లిలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్



**తలకొండపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చౌధర్ పల్లి గ్రామపంచాయతీలోని వాటర్ ట్యాంక్ ను ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్మనీ టెక్నాలజీ ద్వారా గురువారం శుభ్రపరిచారు.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఈ క్లీనింగ్ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌధర్ పల్లి గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్, మ,గ్రామ డిప్యూటీ సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రామస్వామి,మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు మహేష్,మల్లమ్మ, సుమతమ్మ,గ్రామ పెద్దలు కృష్ణయ,రమేష్ ,సత్యనారాయణ, నాగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి రిజిస్ట్రేషన్ ప్లాట్ డాక్యుమెంట్లు పోయినవి

బషీరాబాద్, ఆగస్టు 20, ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం పర్వత్‌పల్లి గ్రామానికి చెందిన ముదెల్లి మాణిక్‌రావు, తండ్రి లక్ష్మయ్యకు సంబంధించిన భూమి ప్లాట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయాయి. తాండూర్ పట్టణంలోని సాయిపూర్ 13వ వార్డులో సర్వే నంబర్లు 84, ప్లాట్ నెంబర్లో 24 ఉన్న 150గజాల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను 29 జూన్ న తాండూర్ నుంచి పర్వత్‌పల్లి గ్రామానికి బైక్‌పై వస్తుండగా ఎక్కడో పోగొట్టుకున్నట్లు తెలిపారు.ఈ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికితే దయచేసి ముదెల్లి మాణిక్‌రావుకు ఫోన్ నెంబర్ 86 39132614 అందజేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# తాండూరులో మరోసారి గంజాయి కలకలం

--1260 గ్రాముల గంజాయి స్వాధీనం ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

-వివరాలు వెల్లడించిన పోలీసులు



**తాండూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మరోసారి గంజాయి కలకలం రేపింది. గురువారం రోజు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తాండూర్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ , జిల్లా టాస్కోర్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు తాండూరు పట్టణ శివారులోని విలియం మూన్ పాఠశాల ప్రాంగణం వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడం తో పాటు అట్టి వ్యక్తుల వద్ద గల ఓ బ్యాగును పోలీసులు తనిఖీ చేయగా బ్యాగులో సుమారు 1 కిలో 260 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. పట్టుబడిన గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. ఈ మేరకు ఎన్ డి పి ఎస్ యాక్ట్ నిబంధనల ప్రకారం ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. అనంతరం టాస్క్ ఫోర్స్ సీఐ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో పాటు విక్రయాలు జరిపినట్లు గుర్తించిన సంబంధించిన సమాచారం స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ తనిఖీలలో టాస్కోర్స్ పోలీసులతో పాటు పట్టణ, రూరల్ పోలీసులు ఉన్నారు.

# సర్పంచుల సమస్యలపై పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతి



**మోమిన్ పేట్. ఆగస్టు 20( ప్రజా జ్యోతి)** రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో పంచాయతీరాజ్ కమిషనర్, గ్రామీణ ఉపాధి హామీ పథకం సీఈవో డి. దివ్య, ఐఏఎస్‌ను సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రతినిధులు కలిసి సర్పంచులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు భూమన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# నేడు డయల్ యువర్ డిఎం

-ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

-తాండూరు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్



**తాండూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు బస్సు డిపో పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన ప్రయాణికులు బస్సు సౌకర్యానికి సంబంధించి ఎదురవుతున్న సమస్యల పరిష్కారంపై ప్రయాణికులు నేరుగా డయల్ యువర్ డిఎం ద్వారా మాట్లాడే అవకాశం ఉందని తాండూరు బస్సు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా బస్సు రవాణా ప్రయాణం పై ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సెల్ నెంబరు 9063469572 కు నేరుగా ఫోన్ చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో అవగాహన




**ముందడుగు హైదరాబాద్** విద్యార్థులు చెడు ఆలోచనలకు దూరంగా చదువుపై దృష్టి సారించాలి. డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులతోనే సాధ్యమని, మీ చుట్టు ప్రక్కల కాని, మీ ప్రాంతంలో కాని డ్రగ్స్ వాడినట్లు అనుమానం వస్తే 1908 నంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మరియు తెలంగాణ ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో సైదాబాద్ తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో సే నో టూ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, సైదాబాద్ ఎస్ఐ కీర్తి రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షులు కొన్నె దేవేందర్ హజరై మాట్లాడారు. విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, డ్రగ్-ఫ్రీ తెలంగాణ, డ్రగ్-ఫ్రీ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు, చెడు ఆలోచనలకు దూరంగా ఉంటూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మహమ్మద్ రాజమ్మద్, హరి ప్రకాష్, గురుకులం కో ఆర్డినేటర్ విజయ్, స్రవంతి, వార్డెన్ హాకిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజంగా ముందడుగు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం



**అల్వాల్, ఆగస్టు 20 ప్రజా జ్యోతి** ఆధునిక భారత నిర్మాణానికి మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్‌గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం గోల్నాకలోని రాజీవ్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దూరదృష్టితో కూడిన నాయకత్వంతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. వివిధ రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసి ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్, సురేందర్‌రెడ్డి, శేఖర్, సూర్యకిరణ్, దేవేందర్, లడ్డూ రెడ్డి, కృష్ణగౌడ్, సర్వేశ్‌యాదవ్, నాగేశ్వరరావు, సంతోష్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, వీనస్ మేరీ, పద్మ, నిర్మల, రామాదేవి, విజయ, సుకన్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాధాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం యువతి మృతి





**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** 2026 ఆగస్టు 16న మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో హైదరాబాద్ మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో భారతి ముఖి (26) అనే యువతి మృతి చెందింది. ఆమె ఇనార్బిట్ మాల్‌లోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోంది.సంఘటన జరిగిన రోజు భారతి ముఖి తన సహోద్యోగి పూజా అశోక్‌తో కలిసి ఐటీసీ కోహినూర్ సమీపంలో భోజనం తీసుకురావడానికి వెళ్లింది. అనంతరం ఇనార్బిట్ మాల్ వైపు తిరిగి వస్తుండగా,మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో టిజి-09-టి-0666 నంబర్ గల కారు వేగంగా,నిర్లక్ష్యంగా వచ్చి భారతి ముఖిని ఢీకొట్టింది.ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర రక్తస్రావ గాయం కావడంతో వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1238/2026ను బి.ఎన్.ఎస్ సెక్షన్ 106(1) కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో ప్రమాద సమయంలో కారును నడిపిన వ్యక్తిగా లింగమనేని సంజుష్,తండ్రి లింగమనేని రమేష్,వయస్సు 21 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం,నివాసం హైటెక్ సిటీ, మాదాపూర్ను పోలీసులు గుర్తించారు.అదే రోజు అతడిని అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షతో పాటు డ్రగ్ పరీక్ష నిర్వహించారు.అలాగే రక్త నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కి పరీక్షల కోసం పంపించారు.ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పోస్టుమార్టం ఎగ్జామినేషన్ నివేదికతో పాటు ఇతర ఆధారాల సేకరణపై దర్యాప్తు కొనసాగుతోంది అని పోలీసులు తెలిపారు.